
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
పెద్దపల్లి
గురువారం ▪ 17-8-2017



మీజిల్స్, రుబెల్లాపై అవగాహన



- వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

లోపలి పేజీల్లో

ర్యాలీ ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

క'న్నీటి' కష్టాలు

- తలాపునే గోదారి... చేలు, చెలక ఎడారి..
- ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు ఇతర ప్రాంతాలకు
- పంట భూములిచ్చిన పల్లెలకు కన్నీరు
- రామగుండంకు సాగు, తాగు నీరిచ్చేదెప్పుడు
- ఉద్యమమే మార్గమంటున్న బాధిత ప్రజలు

ఆశ..నిరాశే..



ఎల్లంపల్లి ప్రాజెక్టు

రామగుండం నియోజకవర్గంలోని ప్రజలు సాగు, తాగునీటి కష్టాలతో విలవిల్లాడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఈ ప్రాంతవాసులకు నీటికష్టాలు తీరుతాయని సర్వత్రా అభిప్రాయ పడ్డారు. నాటి పాలకులు నమ్మబలి కారు. భూములు, పుట్టి పెరిగిన ఊర్లు, ఇండ్లు, జాగలు పోయినా ఫర్వాలేదు... నీటికి కొదవ ఉండదని ఆశించిన ఉమ్మడి రామగుండం మండలంలోని పల్లెల జనాలకు నిరాశే మిగిలింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఎనిమిది సంవత్సరాల నుంచి రాజధానితో పాటు ఇతర జిల్లాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. నిర్మాణంలో భూములు, గ్రామాలు కోల్పోయిన భూనిర్వాసిత పల్లెల భూములకు చుక్క నీరు అందని దుస్థితి నెలకొంది. తాగునీటికి కష్టాలు తప్పడం లేదు. ఇక ఉద్యమబాట శరణ్యమని బాధిత ప్రజలు సిద్ధమవుతున్నారు.

● అంతర్గాం 3లో

కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు

న్యాయం జరిగే వరకు పోరాటం

- రైతును చితకబాదిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- ప్రాజెక్టుల నిర్మాణం కోసం చేపట్టే భూ సేకరణ పై స్పష్టమైన నివేదిక ఇవ్వాలి
- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్

- మంథని రూరల్

20 లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీధర్‌బాబు

ప్రోత్సాహమేది...?



క్రీడలు ఆడుతున్న విద్యార్థులు (ఫైల్)

- పాఠశాలల క్రీడోత్సవాలకు కేటాయించని నిధులు
- చేతులెత్తేసిన విద్యాశాఖ
- దాతలు సహకరిస్తేనే ఎస్‌జీఎఫ్ క్రీడలు
- అయోమయంలో మండల, జోన్ స్థాయి క్రీడా నిర్వాహకులు

క్రీడలకు, క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైంది. పాఠశాలల క్రీడోత్సవాలకు నిధులు కేటాయించక విద్యాశాఖ చేతులెత్తేసింది. ప్రాథమిక దశలోనే అడ్డంకులు ఏర్పడుతుండగా ఉత్సాహం కరువైంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని తరచూ ప్రకటిస్తున్నా హామీలుగానే మిగిలిపోతున్నాయి. ఎస్‌జీఎఫ్ క్రీడలే విషయాన్ని నిరూపిస్తున్నాయి. ఈ విషయంలో మండల, జోన్ స్థాయి క్రీడా నిర్వాహకుల్లో అయోమయం నెలకొంది. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, నిర్వాహకులు కోరుతున్నారు.

● మంథని

మధ్య పేజీల్లో

పాలీహౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం..

● శ్రీధర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో పాలీహౌస్ వ్యవసాయాన్ని చేయాలని, రైతులను ప్రోత్సహించడంతో పాటు కూరగాయలు, వివిధ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16 పాలీహౌస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో 15 ఫాలీహౌస్ కేంద్రాలలో కూరగాయలు, వివిధ రకాల పంటలతో పాటు పూలసాగులను కొనసాగుతున్నాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకునే వాకింగ్ టెన్నల్స్, షెడ్ నెట్ హౌసెస్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే జిల్లాకు కేటాయించి టార్గెట్‌ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పాలీహౌస్ వ్యవసాయం కొనసాగుతుందా ?

శ్రీధర్‌రావు:జిల్లా వ్యాప్తంగా 17పాలీహౌస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో 15 కేంద్రాలు పనిచేస్తున్నాయి. మిగతారెండు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : పాలీహౌస్‌లలో ఏపంటలను సాగుచేస్తున్నారు ?

శ్రీధర్‌రావు :జిల్లాలో ఏర్పాటు చేసినఫాలీహౌస్ కేంద్రాల్లో జబ్బర, కీరదోస, జర్బ్రీన్‌లతో పాటు వివిధ రకాల పూలసాగు చేస్తున్నారు. జబ్బరసాగు మూడు సంవత్సరాలు ఉంటుంది. కీర దోస ఆరునెలలు, జర్బ్రీన్‌లు నాలుగునెలల పాటుసాగు చేస్తారు.

ఆంధ్రజ్యోతి :పాలీహౌస్ నిర్మాణాలకు సబ్సిడీ అందిస్తున్నారా ?

శ్రీధర్‌రావు : పాలీహౌస్ నిర్మించుకునేందుకు ముందుకు వచ్చే రైతులకు రూ. 25 లక్షల 32 వేల మంజూరు చేస్తారు. ఇందులో ఓసీ, బీసీలకు 75 శాతం సబ్సిడీ ఉండగా ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ ఉంటుంది. పావుఎకరం నుంచి పది ఎకరాలు ఉన్న రైతులు అర్హులు.

ఆంధ్రజ్యోతి : పాలీహౌస్‌ల కోసం దరఖాస్తులు వచ్చాయా ?

శ్రీధర్‌రావు: పాలీహౌస్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించకపోవడంతో రైతులు ఎవరూ కూడా దరఖాస్తులు చేసుకోలేదు. గతసంవత్సరం మంజూరైన ఆరు పాలీహౌస్‌లలో కొన్ని నిర్మాణాలు పూర్తికాలేదు. అవి పూర్తయిన తరువాతనే కొత్తవాటిని మంజూరు చేస్తాం. అవసరమున్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్‌కార్డు, రెండు ఫోటోలతో దరఖాస్తు ఫారాలను పూరించి కార్యాలయంలో అందజేయాలి. గ్రామ సభలో తీర్మానం చేసి ఎంపిక చేస్తాం.

ఆంధ్రజ్యోతి : నిర్మాణాల సామగ్రిని అందిస్తున్నారా ?

శ్రీధర్‌రావు:ప్రభుత్వం పాలీహౌస్‌ల నిర్మాణాల కోసం 12 కంపెనీ లను ఎంపిక చేసింది. రైతులు మంజూరు సమయంలో ఎంపిక చేసిన కంపెనీవాళ్లకు భూమిని చూపించడంతో పాటు భూసార, నీటి పరీక్షలు చేపించాలి. కంపెనీవాళ్లే షెడ్డులను నిర్మించి అందిస్తారు.

ఆంధ్రజ్యోతి : కొత్త పథకాలు ప్రారంభమయ్యాయా ?

శ్రీధర్‌రావు : పాలీహౌస్‌ల నిర్మాణాలకు అధిక వ్యయం అవుతోంది. వాటి స్థానాల్లో తక్కువ ఖర్చుతో షెడ్డులను నిర్మించేందుకు వాకింగ్ టెన్నల్స్, షెడ్ నెట్ హౌస్‌ల పథకాలను ప్రారంభించింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తాం.

కొట్టేయ్.. పర్‌ఫ్యూమ్



- యువతను ఆకర్షిస్తున్న స్ప్రేలు
- మార్కెట్‌లోకి వందల్లో బ్రాండ్‌లు
- స్టేటస్ సింబల్‌గా మారిన పర్‌ఫ్యూమ్స్
- యువతను ఆకట్టుకునే విధంగా కంపెనీల పోటీ



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : 'పర్‌ఫ్యూమ్ కొట్టు కోవడంతోనే అమ్మాయిలు పరుగున వస్తారు...'.ఇదీ టీవీల్లో వచ్చే ఫేమస్‌యాడ్. ఇంకొన్ని గ్యాస్ లేని స్ప్రేలు మార్కెట్లో యువతను ఆకర్షిస్తున్నాయి. ఇలా మార్కెట్‌లో వందలాది రకాల పర్‌ఫ్యూమ్‌లతో యువతను ఆకట్టుకోవడానికి కంపెనీలు పోటీ పడుతున్నాయి. దానికి అనుగుణంగానే యువకులు కూడా నలుగురిలో ప్రత్యేకంగా, నచ్చే విధంగా ఉండాలనే తాపత్రయంలో పర్‌ఫ్యూమ్‌లపై మొగ్గు చూపుతున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన పర్‌ఫ్యూమ్‌ల అమ్మకాలు ఇప్పుడు గల్లీల్లో ఉండే దుకాణాల్లో కూడా లభిస్తున్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలకు వేర్వేరుగా కూడా పర్‌ఫ్యూమ్ స్ప్రేలు లభిస్తున్నాయి. కాలేజీ యువతనే కాకుండా రోజువారీగా పనిచేసుకునే వారు కూడా పర్‌ఫ్యూమ్‌లపై మొగ్గు చూపుతున్నారంటే ఎంతగా క్రేజ్ పడుతున్నారో అర్థమవుతోంది.

లైఫ్ స్టైల్

పలు రకాల బాడీ స్ప్రేలు....



పర్‌ఫ్యూమ్‌లు చిన్న సైజు నుంచి పెద్ద సైజుల వరకు లభిస్తున్నాయి. రూ.90 నుంచి రూ.500 ధరల్లో మార్కెట్లో దొరుకుతున్నాయి. యాక్స్, పాగ్, డేన్వర్, యంగేజ్, డెలివర్, నిజియా, టెంప్టేషన్ ఫార్క్ ఎవెన్యూ, యాక్టివిటీ, కెఎస్, సంతూర్, ఈవా, లేయర్ షాట్, బొట్లాగర్ల్, గుడ్ మార్నింగ్, సిక్రేట్, రీ బాక్, ఓజోన్, డేవోచ్, థౌంజడ్ ఇలా మార్కెట్‌లోకి యువతను ఆకర్షించే విధంగా పర్ ఫ్యూమ్‌ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రతి పర్‌ఫ్యూమ్ అమ్మకాల్లో ఐదు నుంచి పదిరకాల వరకు ఫ్లేవర్స్ లభించడం విశేషం.




ఫర్‌ఫ్యూమ్‌లు



● అన్ని వర్గాలవారు కొనుగోలు చేస్తున్నారు...

- బుస్స పవన్, సూపర్ మార్కెట్



పర్‌ఫ్యూమ్‌లు యువతే కాకుండా అన్నివర్గాల ప్రజలు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నారు. పర్‌ఫ్యూమ్‌ల ధరల విషయంలో ఎక్కువ ఉన్నా జనం వెనుకాడడం లేదు. పర్‌ఫ్యూమ్‌లలో అనేక రకాల ఫ్లేవర్స్‌ను అడుగుతున్నారు. అన్ని రకాల కంపెనీల పర్‌ఫ్యూమ్‌లను అందుబాటులో ఉంచుతున్నాం. ప్రత్యేకంగా యువతకు నచ్చే విధంగా కంపెనీలు కూడా మార్కెట్‌లోకి పర్‌ఫ్యూమ్‌లను విడుదల చేస్తున్నాయి.

పర్‌ఫ్యూమ్ ఉత్సాహాన్ని కలిగిస్తుంది....

- ఎస్‌కె అహ్మద్, ఉద్యోగి



పర్‌ఫ్యూమ్ ఉత్సాహాన్ని కలిగిస్తుంది. పర్‌ఫ్యూమ్ ఫ్లేవర్స్ అకర్షణీయంగా ఉండడమే కాకుండా ఉత్సాహాన్ని కూడా కలిగిస్తాయి. జనంలోకి వెళ్లినపుడు ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటుంది.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం

నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20



అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

● గొట్టె శంకర్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఏప్రిల్ నుంచి రావాల్సిన కొత్త పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలి. కార్మికులకు పనిభారంతో పాటు డిపోలోని అధికారుల ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది. దీంతో కార్మికులు మానసిక, శారీరక ఒత్తిడిలకు గురవుతున్నారు.కేఎంపీఎల్ పేరిట అధికారులు కార్మికులను వేధిస్తున్నారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేసి కార్మికులపై ఒత్తిడి తగ్గించాలి. డబుల్ డ్యూటీలకు డబుల్ వేతనాలు చెల్లించాలి. ఆర్టీసీలోని అద్దె బస్సులను రద్దు చేసి ప్రభుత్వమే కొత్త బస్సులను కొనుగో లు చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి. గుర్తింపు ఉన్న కార్మిక సంఘాల నాయకులకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. గుర్తింపు పొందిన కార్మికసంఘం నాయకులకు డిపో స్థాయి నుంచి మొదలు పెడితే హెడ్ ఆఫీసు వరకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలకడం మంచి పరిణామం కాదు. ఆర్టీసీ అధికారులు కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. పని విధానంలో పక్షపాత ధోరణిని విడనాడి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలి.



ఉద్యోగి వాయిస్

'కన్నీటి' కష్టాలు...

- తలాపునే గోదారి... చేలు, చెలక ఎడారి...
- ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు ఇతర ప్రాంతాలకు...

అంతర్గాం : ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనంతరం రామగుండం నియోజకవర్గంలోని ప్రజలకు తాగు, సాగు నీటికి కొదవ ఉండదని సర్వత్రా అభిప్రాయపడ్డారు. ఆనాటి ప్రభుత్వం, పాలకులు నమ్మబలికారు. భూములు, పుట్టి పెరిగిన ఊర్లు, ఇండ్లు, జాగలు పోయినా పర్వాలేదు... సాగు, తాగునీటికి కొదవ ఉండదని ఆశించిన ఉమ్మడి రామగుండం మండలంలోని పల్లెల జనాలకు నిరాశే మిగిలింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఎనిమిది సంవత్సరాల నుంచి రాజధానితో పాటు ఇతర జిల్లాలకు తాగు, సాగు నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు, గ్రామాలు కోల్పోయిన భూనిర్వాసిత పల్లెల భూములకు చుక్క నీరు అందని దుస్థితి నెలకొంది. సాగునీరే కాదు తాగునీటి సౌకర్యం సైతం మచ్చుకు కనిపించదు. నాటి పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, మన తెలంగాణ రాష్ట్రం వస్తే మన నీళ్లు మనకే దక్కుతాయని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసీఆర్ పదేపదే ప్రకటించినప్పటికీ ఆచరణకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిత్యం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణలోని బీడు భూములకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఎల్లంపల్లి కనుసన్నల్లో ఉన్న రామగుండం పల్లెలు, పట్టణాలకు నీటిని సరఫరా చేసే విషయంలో



ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు

ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ముర్మూర్ గ్రామ పంచాయతీ పరిధి ఎల్లంపల్లి అప్పటి ఆదిలాబాద్ జిల్లా గుడిపేట గోదావరి దిస్తై 2004లో దివంగత సీఎం వైఎస్ఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. 2008 చివరి వరకు ప్రాజెక్టు నిర్మాణం తుది దశకు చేరింది. 148 మీటర్ల ఎత్తున 20టీఎంసీల సామర్థ్యం గల పీటీ నిల్వకు సిద్ధమైంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం ప్రణాళికలో రామగుండం ఎన్‌టీపీసీకి 6.5టీఎంసీటీల నీరు, మంథని గుండారం రిజర్వాయర్‌కు 2టీఎంసీలు, పంప్‌హౌస్ ద్వారా హైదరాబాద్‌కు 3టీఎంపీల నీటిని పంపింగ్ పైప్‌లైన్ సిస్టం తో 2009 నుంచే పంపిస్తున్నారు.

పంట భూములిచ్చిన పల్లెలకు అందని నీరు

నిత్యం ఎల్లంపల్లి నుంచి 80 నుంచి 200 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తున్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం సీఎం కేసీఆర్ ఆలోచనలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా ము ర్మూర్ వద్ద నిర్మించిన అబ్దుల్ కలాం పంప్‌హౌస్, గుడిపేట, వేంనూరు పంప్‌హౌస్‌ల నుంచి లిఫ్ట్ ద్వారా కరీంనగర్, సిరిసిల్లా, మెదక్ తదితర ప్రాంతాలకు నిత్యం 800క్యూసెక్కులు, 15టీఎంసీల నీటిని పంపిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు 220క్యూసెక్కులు, మంథని గుండారంకు 180క్యూసెక్కులు, 150 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరినదిలో వదులుతూ మంచిర్యాల జిల్లా జైపూర్ విద్యుత్ కేంద్రానికి టేకుమట్ల గ్రామ సమీపంలో గోదావరినది నుంచి పంపింగ్ ద్వారా విద్యుత్ అవసరాల కోసం ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా టీఎస్ జెన్‌కో రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం మంచిర్యాల మున్సిపాలిటీ, రామగుండం కార్పొరేషన్ తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు దిగువకు గోదావరినదిలో నీటిని వదులుతున్నారు. అబ్దుల్ కలాం పంప్ హౌస్ ముర్మూర్ నుంచి హైదరాబాద్ మెట్రోల్‌కు నాలుగు మోటార్ల ద్వారా 118ఎంజీడీ నీటిని పంపిస్తూ వాటి నుంచి 108ఎంజీడీల నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు అందిస్తున్నారు. మిగిలిన 10ఎంజీడీల నీటిని మిషన్ భగీరథ ద్వారా సిద్దిపేట, వరంగల్ జిల్లాలోని ప్రజలకు తాగునీటి అవసరాల కోసం వాడుతున్నారు. అయితే భూములు, జాగలు, ఇండ్లు, ఊర్లు సర్వస్వం కోల్పోయిన ఉమ్మడి రామగుండం మండలంలోని పల్లెలకు ఎల్లంపల్లి నుంచి చెరువలు, కుంటలకు సాగునీటి సౌకర్యం కల్పించే యోచన సైతం కనిపించడం లేదు.

తాగునీటికి తండ్లాటే...

ఇక తాగునీటి పరిస్థితిలో ఎలాంటి తేడా కనిపించడం లేదు. వేసవిలో మండుటెండలకు నీటి ఊటలు లేక ఎండిపోయిన వ్యవసాయ బావులు విద్యుత్ సరఫరా అనుకూలంగా ఉన్నప్పటికీ బోరు పంపుసెట్ల ద్వారా అడుగంటిన బావుల్లో నీరు రాక బావురుమంటున్నాయి. తాగునీటి తిప్పలు ఇప్పటికీ తప్పడం లేదు. తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు ఇక్కడి ఎల్లంపల్లి నుంచి తాగు, సాగునీరు అందిస్తూ మన తెలంగాణ ప్రభుత్వం రామగుండం ప్రాంత ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చడంలో చూపుతున్న నిర్లక్ష్యం, జాప్యం చివరకు ఉద్యమ బాట పట్టించే పరిస్థితికి నెట్టివేస్తోంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, మంత్రులు స్పందించి రామగుండం ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగు, సాగునీటి అవసరాన్ని గుర్తించి ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారనే అపవాదు నుంచి తప్పించుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

పంటలకు ఢోకా లేదనుకున్నాం...

బరిగెల లచ్చయ్య, భూనిర్వాసిత రైతు, పొట్యాల



ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఊరు, పంట భూములిచ్చాం. మాకు ఎక రాకు ఇచ్చింది. 160 నుంచి 2లక్షలు అయినా ప్రాజెక్టు గోదావరి ఒడ్డున కట్టడంతో తాగు, సాగు నీటికి ఢోకా ఉండదనుకున్నాం. మా భూములకు నీరు ఇచ్చేందుకు ఇ ప్పటికీ కాలు వలు కనబడ్త లేవు. పట్నంకు నీళ్లితండ్లు మా కు ఇచ్చేందుకు మన సర్కారోళ్లకు ఎందుకు చేతులత్తలేవు. ఈ ఖరీఫ్‌లో వానలు కొట్టక చెరువులు కుంటల్లో నీళ్లు లేవు. ఉన్న బోరు బావుల్లో బొక్కెన మునిగే నీళ్లు లేవు. గిట్లయితే ఎట్లా, మన బంగారు తెలంగాణ అంటున్న మంత్రులు ఆలోచించాలె.

దోచుకుంటున్నారు...


గుమ్మడి వెంకన్న, రైతు కూలీ సంఘం నాయకుడు



నాటి పాలకులు నీళ్ల నిధులు దోచుకపోయిందని కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటిమి. గిప్పుడు మన సర్కారు మన పాలన మారి ఎక్కడి క్కడికో నీళ్లు పంపిస్తుండు. రామగుండం నియోజవర్గంలో ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని ఇక్కడ ఎందుకు ఇత్తలేరు. ఆంధ్ర పాలనకు మన పాలకులకు తేడా ఏమిటో మన మంత్రులే చెప్పాలి. ప్రాజెక్టు నుం చి నీళ్లు ఇతర ప్రాంతాలకు ఇయ్యబట్టి ఎనిమిది ఏళ్లు అవుతుంది. రామగుండంలో తాగు, సాగు నీరు అందించేదుకు చేతనైతలేదు. గిట్ల చేస్తే కొట్లాటతప్పది.

నీళ్లులేక తండ్లాడుతున్నాం...

వేల్పుల మల్లయ్య, బాధిత రైతు



గిట్ల ముమ్మల భూములు, ఇండ్లు తీసుకుని గంగల కలుపుతారనుకో లేదు. ఆడెవడో ఆంధ్రోడు ఏలుతాండు మన నీళ్లు దోచుకపోతండ్లు అన్నారు. గిప్పుడు మన తెలంగాణ తెచ్చుకుంటిమి. గిప్పుడెవడు అడ్డున్నడు. కండ్ల ముందు నుంచి పైప్‌లేని పట్నంకు నీళ్లు పట్టుకపోతాండ్లు. మాకు గా పైపుల నుంచి తాగేందుకు, పంటలు పడించుకునేందుకు నీళ్లు ఎందుకు ఇత్తలేరు. గిదేమన్న మంచిగున్నదా చెప్పుండ్రి.

సమగ్ర సర్వేతో భూసమస్యలకు పరిష్కారం

■ క్షేత్రస్థాయిలో గ్రామాధికారులు సర్వే నిర్వహించాలి ■ ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కమాన్‌పూర్ : సమగ్రసర్వేతో తప్పుగా ఉన్న రెవెన్యూ రికార్డులతో పాటు రైతుల భూసమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. సమగ్రసర్వేలో రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రప్రభుత్వం రైతులకు ఎకరానికి ఎరువుల ఖర్చు కోసం రూపాయలు నాలుగువేలు మంజూరుచేస్తున్న పథకం అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రైతుల భూరికార్డుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. 70 ఏళ్ల క్రితం భూసర్వేచేశారన్నారు. ఈ వ్యవధిలో భూముల క్రయవిక్రయాలు జరగగా ఇప్పటి వరకు సర్వే చేయకపోవడంతో భూసమస్యలు ఎక్కువగా పెరిగిపోయాయని తెలిపారు. దీంతో రెవెన్యూ రికార్డులు తప్పులుగా ఉండడంతో అనేక సమస్యలు తలెత్తు తున్నాయన్నారు. పట్టాదారు ఒకరుంటే, కబ్జాదారులు మరొకరున్నారని రికార్డులు సక్రమంగా ఉన్నా ఆన్‌లైన్‌లో తప్పులు ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం ఆదేశాలమేరకు ప్రతి గ్రామంలో ఉన్నరైతుల భూములను ఇంటింటికి సమగ్రసర్వేనిర్వహించి రెవెన్యూ రికార్డులతో పాటు ఆన్‌లైన్‌లో తప్పులు సరిచేసే దిశగా క్షేత్రస్థాయిలో సమగ్రసర్వే చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో గ్రామంలో పదిరోజులు సర్వేచేయనున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ సర్వేకు సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

విధుల్లో నిర్లక్ష్యం చేసే చర్యలు

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పతకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదే అన్నారు. విధినిర్వాహణలో నిర్లక్ష్యంవహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.,

కల్యాణ లక్ష్మికి గెజిటెడ్ అవసరం లేదు

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులపై గెజిటడ్ సంతకాలు అవసరం లేదన్నారు. జీవోలో లేని కొత్తరూల్స్ పాటించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని రెవెన్యూ అధికారులకు సూచించారు. గెజిటెడ్ సంతకాలు లేకపోతే ఆర్‌డీవో కార్యాలయంలో తిరస్కరిస్తున్నారని గత మూడునెలలుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ సంబంధించిన 60 దరఖాస్తులు గెజిటడ్ సంతకాలు లేక ఆర్‌డీవో కార్యాలయంలో తిరస్కరించి పంపించారని తహసీల్దార్ రాజమణి కలెక్టర్ దృష్టికి వచ్చారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలని సూచించారు.

నాటిన మొక్కలను కాపాడుకోవాలి...

ఐకేపీ సీసీ శ్రీనివాస్

ఓదెల : హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకోవాలని ఐకేపీ సీసీ మారెళ్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పొత్కపల్లిలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలకు మొక్కలను పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను రక్షణగా ముళ్లకంచెలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ ఆళ్ల సుమన్‌రెడ్డి, లావణ్య, సంజీవ్, రమాదేవి, కార్యదర్శి స్వామిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న ఐకేపీ సీసీ శ్రీనివాస్

విద్యార్థులకు సోలార్ లాంతర్లు పంపిణీ

కోల్‌సిటీటౌన్: జనగామలోని జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, సోలార్ లాంతర్లు బుధవారం పంపిణీ చేశారు. కార్పొరేటర్ జనగామ నర్సయ్య పాల్గొని విద్యార్థులకు అందజేశారు. హెచ్‌ఎం జ్యోత్స్నలత, ఉపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, లక్ష్మి, శర్మ, పాఠశాల చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పెద్దంపేటలో యూత్ స్వచ్ఛభారత్

అంతర్గాం: స్వచ్ఛభారత్ యూత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దంపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తను సర్పంచ్ ఆముల శ్రీనివాస్ యువకులు, ఉపాధ్యాయులతో కలిసి తొలగించారు. హెచ్‌ఎం సందీప్, రాంబాబు, ప్రణిత్, సంతోష్, తాజుద్దీన్, సతీష్, ఎస్‌కే పాషా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్లకు అంగీకారం

● టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం ఎస్‌ఎల్‌పీ ద్వారా ప్రమోషన్లు ఇచ్చేందుకు అంగీకరించిందని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో డైరెక్టర్(పా)అంగీకరించినట్టు తెలిపారు. బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మహిళా కార్మికులకు మెటర్నిటీ లీవును 90 నుంచి 180 రోజులకు పెంచనున్నట్టు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే మెరుగైన భత్యాలను సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్‌కు వర్తింప చేసేవిధంగా అంగీకారం కుదిరినట్టు రాజిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య, ఆరెల్లి పోచయ్య, వడ్డేపల్లి శంకర్, యాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్, సతీష్, చందర్‌పాల్ పాల్గొన్నారు.

జల సాధన కోసం
నేడు మక్కాన్‌సింగ్ రైతుపాదయాత్ర

అంతర్గాం: రామగుండం కార్పొరేషన్ ఉమ్మడి రామగుడంలోని గ్రామాలకు తాగు, సాగు నీరు ఇవ్వాలనే డిమాండ్‌తో గురువారం శ్రీపాద ముర్మూర్ చెన్నకేశవ ఆలయం నుంచి శాప్ మాజీ చైర్మర్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రైతుల జల సాధన పాదయాత్ర ప్రారంభించనున్నారు. పాదయాత్ర అంతర్గాం, బ్రాహ్మణపల్లి, పొట్యాల, కుక్కలగూడూరు నుంచి పాలకుర్తి మండలం పుట్నూర్ వరకు సాగుతుంది. భోజనం అనంతరం రామారావుపల్లి, ఈసాలతక్కళ్లపల్లి, పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం వరకు సాగుతుంది. శుక్రవారం రెండవ రోజు రైతులతో మక్కాన్‌సింగ్ పాదయాత్రతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తారు. కాగా పాదయాత్రకు అన్నీ ఏర్పాట్లు చేశామని కార్యక్రమ కన్వీనర్, మాజీ కౌన్సిలర్ ఇస్సంపల్లి అంజులు తెలిపారు.

రైతులపై కేసులు బనాయించడం తగదు

● సీపీఎం జిల్లా కార్యర్శి యాకయ్య

కళ్యాణ్‌నగర్: సుందిళ్ల బ్యారేజీ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా న్యాయం చేయాలని కోరిన రైతులపై అక్రమ కేసులు బనాయించడం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని శ్రామిక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిపురం గ్రామస్థులు పరిహారం చెల్లించాలని పనులను అడ్డుకున్నందుకు రైతులపై అక్రమ కేసులు పెట్టి భూనిర్వాసితులను చావబాదడం సమంజసం కాదని, రైతు చంద్రమోహన్ న్యాయం అడిగినందుకు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి కొట్టడం అన్యాయమన్నారు. కేసీఆర్‌పై ప్రజల తిరుగుబాటు చేసే రోజులు దగ్గర పడ్డాయిని, రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు రవీందర్, దస్తగిరి, బండారి మొగిలి, రాము పాల్గొన్నారు.

ఆశ్రమాలకు చేయూత

కళ్యాణ్‌నగర్: గోదావరిఖనిలోని పలు ఆశ్రమాలకు బుధవారం పలువురు ఆర్థిక చేయూతనిచ్చారు. తిరుమల్‌నగర్‌కు చెందిన మణిచందన పుట్టిన రోజు సందర్భంగా ఎండీహెచ్‌డబ్ల్యూఎస్‌లో కేక్‌కట్ చేసి ఆశ్రమానికి రూ.3వేల విలువ చేసే స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శ్రావణ్, మాధురి, హేమ పాల్గొన్నారు. మొగలి రేకులు ఫేమ్ ఆర్‌కేనాయుడు అలియాస్ సాగర్ జన్మదినం సందర్భంగా అమ్మపరివార్ అనాథ ఆశ్రమంలో గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్, కోశాధికారి దయానంద్‌గాంధీ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్ల రమేష్, కాంపెల్లి సతీష్, బూడిద రాజేష్, రాదండి శ్రీనివాస్, మేరుగు శ్రీనివాస్, మారుతి, రవీందర్, నాగరాజు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా మనో చైతన్యలో గోగుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జక్కుల నరహరి, రాంబాబు, మూకిరి రాజు, ప్రతాప్ రాజు, దిగుట్ల లింగయ్య, మామిడి రాజేష్, వీర ప్రసాద్; చందర్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: సినీ హీరో సాగర్ జన్మదినోత్సవాన్ని కాలనీలోని ఆయన అభిమానులు నిర్వహించారు. స్థానిక మదర్‌సాలో చిన్నారులతో కలసి కేక్‌ను కట్‌చేసి, స్వీట్లు పంచారు. సాగర్ అభిమానులు గుండేటి రాజేష్, మంచినీళ్ళ వేణు, నాని, ప్రశాంత్ గౌడ్, మదర్‌సా నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.

లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమ్మె

● 'బాండ్' నిబంధనలపై నిరసన
● మున్సిపాలిటీల్లో నిలిచిన భవన నిర్మాణ అనుమతుల జారీ

కోల్‌సిటీ: భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఇంటి యజమానితో పాటు ప్లాన్‌తయారు చేసిన లైసెన్స్‌డ్ ఇంజనీర్లు(లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్) బాండ్ ఇవ్వాలని నిబంధనలపై లైసెన్స్‌డ్ ఇంజనీర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యను వ్యతిరేకిస్తూ కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులను అప్‌లోడ్ చేయడం లేదు. దీంతో నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో భవన నిర్మాణ అనుమతులు, దరఖాస్తుల ప్రక్రియ నిలిచిపోయింది.

మన్సిపాలిటీల్లో భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి ఏడాది క్రితం ఆన్‌లైన్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ నిర్మించబోయే ఇళ్లకు సంబంధించి ప్లాన్లు గీసి భవన నిర్మాణ నిబంధనలకు లోబడి వివిధ రకాల పత్రాలతో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ సమయంలో తాను మున్సిపాలిటీ అనుమతించిన విధంగానే ఇండ్ల నిర్మాణం జరుపుతామని ఇంటి యజమానులు అఫిడవిట్ దాఖలు చేస్తారు. ఇటీవల ప్రభుత్వం భవనం నిర్మించబోయే యజమానులతోపాటు లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్(ఎల్‌టీపీ)లు, స్ట్రెక్చరల్ ఇంజనీర్లు కూడా అఫిడవిట్ బాండ్లు ఇవ్వాలనే నిబంధన పెట్టింది. ఈ ప్రక్రియ ఎల్‌టీపీలకు ఇబ్బందిగా మారింది.

తాము కేవలం ప్లాన్లు మాత్రమే తయారుచేసి ఇచ్చేవాళ్లమని, భవనాల యజమానుల నిర్మాణ ప్రక్రియను ఎలా నియంత్రించగలుగుతామని అంటున్నారు. నిర్మాణ అనుమతి పొందినవారు భవనాలు నిర్మించిన సమయంలో అనుమతులను ఉల్లంఘించకుండా అడ్డుకోవడం తమకు ఎలా సాధ్యమవుతుందని, తాము ఏ అధికారంతో అడ్డుకుంటామంటూ ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణ సమయంలో అనుమతులను ఉల్లఘించకుండా చూస్తామని తాము అఫిడవిట్ ఇస్తే భవిష్యత్‌లో తాము చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు పేర్కొంటున్నారు.

కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం మాత్రమే నిర్మాణాలకు సంబంధించి నియంత్రణ కలిగి ఉందని, తమను ఇందులో భాగస్వామ్యం చేయవద్దని చెబుతున్నారు. ఈ చర్యలు ఎల్‌టీపీలను ఇబ్బందిపెట్టే విధంగా ఉన్నాయని, వీటిని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలు, నగరపంచాయతీ, కార్పొరేషన్‌లోని ఎల్‌టీపీలు కొన్ని రోజులుగా సహాయ నిరాకరణ(సమ్మె) జరుపుతున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం లేదు.

కొన్ని రోజులక్రితం సర్వర్లు డౌన్ అవడంతో దరఖాస్తులు అప్‌లోడ్‌కావడం లేదు. ఇప్పుడు ఎల్‌టీపీలు సైతం అప్‌లోడ్‌చేసేందుకు నిరాకరిస్తున్నారు. ఈ నిబంధనలు ఎత్తివేయాలని టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్‌కు లేఖలు పెట్టారు. ఎల్‌టీపీలు దరఖాస్తులను అప్‌లోడ్ చేయక పోవడంతో భవన నిర్మాణ దరఖాస్తులు, అనుమతుల ప్రక్రియ నిలిచిపోయింది.

సుమారు నెలరోజులుగా ఎక్కడా కూడా నిర్మాణ అనుమతులు జరిగిన పరిస్థితి లేదు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనలతో మున్సిపల్,కార్పొరేషన్లకు జరిగే ప్రయోజనం కన్నా ప్రజలకు జరిగే నష్టమే ఎక్కువగా ఉంటుంది. అనుమతి ప్రక్రియ నిలిచిపోవడంతో నిర్మాణాలపై తీవ్రమైన ప్రభావం పడింది. ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసుకున్న వారు సైతం పనులను పెండింగ్‌లో పెట్టుకున్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఆదాయం పడిపోయింది.

'ఖని'లో ఆకట్టుకున్న ఫ్లాష్ మోబ్



సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

కోల్‌సిటీటౌన్: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం జరిగిన ఫ్లాష్ మోబ్ కార్యక్రమం ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమానికి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ గజ్జి కృష్ణ హాజరై మాట్లాడారు. అనంతరం డ్యాన్సర్ ఎం రాజేష్ ఆధ్వర్యంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మచ్చ సుధాకర్, గాజుల అవినాష్, రాజేందర్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో ఆర్డినేటర్ జ్యోతి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

తట్టు, రుబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ

కోల్‌సిటీటౌన్: తట్టు, రుబెల్లా టీకాపై రామగుండం కార్పొరేషన్ పరిధిలో బుధవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. 10వ డివిజన్‌లోని జనగామ గ్రామంలోని పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ డివిజన్ కార్పొరేటర్ జనగామ నర్సయ్య, 13వ డివిజన్ కార్పొరేటర్ జాలి రాజమణి మాట్లాడారు. మీజిల్స్(తట్టు) ఒక ప్రాణాంతక వ్యాధి అని, దీని కారణంగా న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు వ్యాధులు వస్తాయని, ఒక్కోసారి మరణానికి కూడా దారి తీయవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ంఎలు రమాదేవి, స్వరూపావసంత, సునిత, ఆశా వర్కర్లు సుల్తానా, సుజాత, జడ్పీ పాఠశాల కేఆర్‌వీ జ్యోత్స్నలత, ఉపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, హరినాథ్‌శర్మ, శ్రీనివాస పాల్గొన్నారు. రామగుండం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయకాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీగా మార్కండేయకాలనీ నుంచి గాంధీనగర్, విద్యానగర్ వరకు కొనసాగిన ర్యాలీలో కరపత్రాలు విడుదల చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తానిపర్తి గోపాల్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం ప్రమోద్‌కుమార్‌రెడ్డి, రామగుండం ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కే రాజేందర్, ముడుతనపెల్లి సారయ్య, గుండా వీరేశం, బంక రామస్వామి, రవీంద్రచారి, జయప్రకాష్, పొన్నం విజయ్‌కుమార్, రాజేశ్వర్‌రావు, స్కూల్ కరస్పాండెంట్ అమరేంద్, అడ్డగుంటపల్లి ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



జనగామలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సమస్యలను పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

కళ్యాణ్‌నగర్: రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ జనగామ గ్రామంలో సమస్యలు తిష్టవేశామని సీపీఎం జిల్లా నాయకుడు రవీందర్ అన్నారు. బుధవారం జనగామ గ్రామంలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తలాపున గోదావరినది ఉన్నా జనగామ గ్రామ ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారని, సాగునీటికి రైతులు చాలా కష్టాలు పడుతున్నారని, ఎన్నికల్లో గ్రామ ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధుల పట్టించుకోవడం లేదన్నారు. సింగరేణి కింద గ్రామాన్ని కోల్పోయిన ప్రజలకు చేసింది ఏమిలేదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం జనగామాలోని నిరుద్యోగులను క్యాజువల్ లేబర్‌గా తీసుకోవాలని కోరారు. జనగామాలోని చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా పికినిక్ కేంద్రంగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్మశాన వాటిక స్థలం కోసం విరాళం

కమాన్‌పూర్ : మండల కేంద్రంలో శ్మశానవాటిక స్థలం కొనుగోలు కోసం కమాన్‌పూర్ ఎంపీపీ ఇనగంటి ప్రేమలత-జగన్నాథరావు, ఎంపీపీ తనయుడు రామారావు మంగళవారం 40వేల రూపాయల విరాళం అందజేశారు. కమాన్‌పూర్‌లో స్మశాణవాటిక లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇటీవల గ్రామ పంచాయతీ సిబ్బంది శ్మశాణ వాటిక కోసం విరాళాలు సేకరించి స్థలం కొనుగోలు చేయాలని తీర్మానించగా ఎంపీపీ తనవంతుగా భూవిక్రయ దారులు తాటికొండ శంకరయ్యకు 40వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, గుర్రం లక్ష్మీమల్లు, తాటికొండ శంకర్, బొజ్జచారి, చాట్లగట్టయ్య, మట్టరాజయ్య, ఆడెపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్: మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో రెడ్డి చెరువు సమీపంలోని సర్వే నంబర్ 633, 634లోని వ్యవసాయ భూమి కబ్జా చేసిన వారి పైచర్యలు తీసుకోవాలని గురువారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, గ్రామస్థులు గుండారపు శ్రీనివాస్, మంథని రాంచందర్, మంథని వెంకటి, అశోక్, శంకర్, ముత్తయ్య తెలిపారు. ఈ సర్వే నెంబర్‌లోని 18 ఎకరాల భూమిని 43 మంది రైతులకు ప్రభుత్వం ఇచ్చింది న్నారు. హద్దులు చూపించలేకపోవడంతో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా హద్దులు, పట్టాలు ఇస్తామని చెప్ప డంతో భూమిని చదును చేయడానికి ట్రాక్టర్లతో వెల్లిన రైతులను కబ్జా చేసిన వారు అడ్డుపడి బెదిరించారన్నారు.

తోటగోపాయ్యపల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో..?


బురద మయంగా ఉన్న రహదారి

- రహదారి లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- స్పందించాలని వేడుకోలు

మంథని రూరల్ : మంథని మండలంలోని లక్కెపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తోటగోపాయ్యపల్లి గ్రామానికి బీటీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు మంథనికి వచ్చే ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మట్టి రోడ్డు కావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బురద, గుంతలమయంగా మారింది. దీంతో లక్కెపూర్ మీదుగా ప్రయాణించాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్కెపూర్ నుంచి వెళ్లడం వల్ల సుమారు రెండు కిలోమీటర్ల దూరభారం పెరుగుతుంది. అయితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంథని ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తోటగోపాయ్యపల్లి గ్రామానికి ప్రధాన రహదారి ఇదే కావడంతో నిత్యం వివిధ పనుల కోసం మంథని- ముత్తారం రహదారి ప్రధానమైనది కావడంతో ఈ రహదారిపై ఎన్నో వాహనాలు నిత్యం ప్రయాణిస్తుండటంతో గ్రామస్తుల రాకపోకలకు ఈ రహదారే ముఖ్యమైంది. అంతే కాకుండా లక్కెపూర్, తోటగోపాయ్యపల్లి, నడింపల్లి గ్రామస్తులకు వ్యవసాయ పొలాలు ఉండటంతో వారి వ్యవసాయ పనుల కోసం ఈ రహదారినే ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ లేదా సీసీ రోడ్డు ఏర్పాటు చేసి తమ ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి
- దొబ్బల రమేష్, తోటగోపాయ్యపల్లి



బురదమయమైన రహదారితో గ్రామస్థులం ప్రతి రోజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. రహదారి సరిగా లేక పోవడంతో ప్రతి రోజు రాకపోకలను లక్కెపూర్ మీదుగా వివిధ ప్రాంతాలకు కొనసాగించాల్సి వస్తోంది. బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలి.

రైతుల ఇబ్బందులు తీర్చాలి
- కూర శంకర్, తోటగోపాయ్యపల్లి



వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో నిత్యం రైతులు ప్రతి పనికి ఈ రహదారి వెంటే వెళ్తుంటారు. రైతులు ఎరువులను వేయల్సిన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును పునరుద్ధరించాలి.

మండల అధికారుల ఫోన్ నంబర్లు

మంథని	
ఆర్డీవో	7995070705
తహసీల్దార్	7995070741
సీఐ	9440795150
ఎస్ఐ	9440795159
ఎంపీడీవో	9989930744
ఎంఈవో	9490863482
ఈజీఎస్ఏపీవో	7095516073
ఐకేపీ ఏపీఎం	9652404942
ఐబీ జేఈ	9959651148
ఆర్టీసీ డీఎం	9959225923
డాక్టర్	9160305534
పీఆర్ ఏఈ	9703608343
ముత్తారం	
తహసీల్దార్	7995070745
ఎంపీడీవో	7095516583
వైద్యాధికారి	8897962423
విద్యాధికారి	8897402224
ఐకేపీ ఏపీఎం	9652404996
ఏపీవో	7095515949
వ్యవసాయ అధికారి	7288894159
ఎస్ఐ	9440795162
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660458
కమాన్‌పూర్	
తహసీల్దార్	7995070737
ఏవో	7288894158
ఎంఈవో	9490126521
ఎస్సై	9440795158
పశువైద్యాధికారి	7330848480
వైద్యాధికారి	9963217732
ఎంపీడీవో	9989930738
రామగిరి	
తహసీల్దార్	9440526344
ఏవో	7013366737
ఏఈ	8333923883
ఎంఈవో	9912232062
ఎస్ఐ	9948533656
ఆర్జీ-3 జీఎం	9491144266
ఏపీఏ జీఎం	9491144295
ఎస్‌వోటూ జీఎం	9491144335

స్వచ్ఛత పక్షోత్సవాలపై సమావేశం

మంథని(రామగిరి): సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లలో ఈ నెల 23 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించే స్వచ్ఛత పక్షోత్సవాలపై ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు రాజేంద ర్‌రెడ్డి, వీరారెడ్డి బుధవారం అధికారులతో స్థానిక జీఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తొలుత 25,26 తేదీల్లో నిర్వహించే పక్షోత్సవాలు వినాయక చవితి రోజు కావడం మూలంగా ముందుకు నిర్వహించాలని సర్క్యూలర్ విడుదల కావడంతో అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటుగా నిర్వహించే కార్యక్రమాలను జీఎంలు అధికారులకు సూచించారు. గనులు, ప్రాజెక్టులపై జెండా ఆవిష్కరణలు, ప్లానిటేషన్, పరిసరా ప్రాంతాలకు చెందిన పాఠశాలల విద్యార్థులకు పోటీలు, స్వచ్ఛత ర్యాలీ తదితర అంశాల పై చర్చించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారి హెచ్‌వీరాస్వామి, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ప్రభాకర్, సీనియర్ పీవో మారుతి, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీఎంలు

డీఎస్పీకి సన్మానం

మంథని రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును తీసుకున్న ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ గౌడ్‌ను మంథని ఎంపీపీ ఏగోళపు కమల శంకర్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 18న మంథనిలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు. ఈ విగ్రహవిష్కరణకు ఎమ్మెల్యేలు శ్రీనివాస్ గౌడ్, పుట్ట మధు, హాజరౌతారన్నారు. నాయకులు తగరం శంకర్ లాల్, ఏగోళపు శంకర్ గౌడ్, అటెండర్ శ్రీవాస్ పటేల్ పాల్గొన్నారు.

అవయవ దానంతో అభాగ్యుల జీవితాల్లో వెలుగు

మంథని రూరల్: మరణాంతరం విలువైన అవయవాలను దానం చేయడం వలన చీకటి జీవితాల్లో వెలుగునింపిన వారమౌతామని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు టీ. శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అలోక్ పబ్లిక్ స్కూల్‌లో అవయవ దానం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన అవయవాలను భూమిలో వృథాగా పోకుండా సాటి వారికి దానం చేయడం వలన వారి జీవితాలు ఎంతో మారుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా తదనాంతరం అవయవాలను దానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అలోక్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులకు అభినందన పత్రాలను అందజేశారు. రాజేందర్, అంజన్ కుమార్, కుమారస్వామి, సీతా, సతీష్, మదన్ మోహన్ రెడ్డి, సమ్మయ్య, రాంరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

తట్టు, రుబెల్లా టీకాలు వేయించాలి

ముత్తారం : మండల పరిధిలోని 15 సంవత్సరాల పిల్లలకు తట్టు, రుబెల్లా టీకాలను తప్పని సరిగా వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో యాశోద పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో తట్టు, రుబెల్లా టీకాలపై సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుబెల్లా టీకా ద్వారా గర్భంతో ఉన్నప్పుడు రుబెల్లా సోకిన మహిళలకు పుట్టబోయే శిశువుకు జనన లోపాలు ఏర్పడవచ్చునన్నారు. అంధత్వం, వినికిడి లోపం, బుద్ధి మాంద్యం, పుట్టుకతో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌వో నాగేంద్ర, శశికళ, శ్రీనివాస్, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



శాంతిభద్రతల కోసం పటిష్టమైన చర్యలు..

చుంచు రమేశ్, ఎస్సై, ముత్తారం

మండలం పరిధిలో శాంతి భద్రలు ఎలా ఉన్నాయి...?

మండలంలోని 11 గ్రామపంచాయతీల పరిధిలో శాంతి భద్రతల కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇందు కోసం గాను గ్రామాల్లో విపిలను ఏర్పాటు చేశాం. వీరితో గ్రామాల్లో పూర్తిగా శాంతియుత పరిస్థితులు ఏర్పడటయ్యేలా చూస్తున్నాం.

మండలంలో గుట్కా,గుడుంబ విక్రయాలు జరుగుతున్నాయా..?

మండలంలోని గ్రామాల్లో గుట్కాలు, గుడుంబ అమే వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశాం. మండలంలో గుట్కాలు, గుడంబాను వంద శాతం నిర్మూలించాం.

పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతం సరిపడా సిబ్బంది ఉన్నారా...?

ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో సరిపడా సిబ్బంది లేరు. ఈ విషయమై ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే పోలీస్ స్టేషన్లో సిబ్బందిని నియమించే అవకాశం ఉంది. దీంతో సిబ్బంది కొరత తీరనుంది.

- ముత్తారం

కేశోరాం సిమెంట్ కార్మిక సంఘం ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల

- నేడు నామినేషన్ల స్వీకరణ
- 19న ఉపసంహారణ
- 24న ఎన్నికలు

పాలకుర్తి: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కంపెనీ పర్మనెంట్ కార్మిక సంఘం ఎన్నికల షెడ్యూల్డ్‌ను ఎన్నికల అధికారి అంబాల పూర్ణ చందర్ ప్రకటించారు. ఈ నెల 24న ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పాడు.

కంపెనీ ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఉదయం 5.30గంటల నుంచి మధ్యాహ్నం 3.30గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం కౌంటింగ్ ప్రారంభించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. గురువారం నామినేషన్ల స్వీకరణ, 19న ఉప సంహరణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 24న జరిగే ఎన్నికల్లో


కేశోరాం సిమెంట్ కంపెనీ

244మంది పర్మనెంట్ కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధానకార్యదర్శి పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అధ్యక్ష పదవికి శాప్ మాజీ చైర్మన్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, బీజేపీ నాయకుడు కౌశిక హరితో పాటు స్థానిక నాయకులు సూర సమ్మయ్య, అయోధ్యసింగ్, మనోహర్‌రెడ్డి నామినేషన్ పత్రాలు స్వీకరించారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసేందుకు మెట్టపల్లి రాజమొగిలి, తోడేటి రవికుమార్, ముల్కల కొమురయ్య, మాదాసు రాజ్‌కుమార్ నామినేషన్‌పత్రాలు స్వీకరించారు. ఇదిలా ఉండగా మళ్లీ ఎన్నికల సందడి మొదలైంది.

కేశోరాం సిమెంట్ కంపెనీలో ఇటీవల జరిగిన కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నికల్లో హడావిడి కనిపించింది. మళ్లీ పర్మనెంట్ కార్మిక సంఘం ఎన్నికల సందడి కంపెనీలో మొదలైంది. కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు, గెలిచేందుకు అభ్యర్థులు వ్యూహరచన చేస్తున్నారు. ఉపసంహారణ అనంతరం బరిలో నిలచే అబ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

నేటి నుంచి ఆర్మీ శిక్షణా శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ: నవంబర్ 1 నుంచి 10వరకు కరీంనగర్‌లో జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే యువతకు ఆర్జీ-2 సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో నేటి నుంచి శిక్షణ ఇవ్వనున్నారు. స్థానిక అబ్దుల్‌కలాం స్టేడియంలో నవంబర్1 వరకు నిర్వహించే ఈ శిబిరంలో శారీరక, రాతపరీక్షలకు ఉచితంగా శిక్షణను ఇవ్వనున్నారు. శిబిరాన్ని జీఎం విజయబాబు గురువారం సాయంత్రం ప్రారంభించనున్నట్టు, ఆర్మీ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులు ఈశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 అధికారులు పేర్కొన్నారు.

నేటి నుంచి చిన్న పిల్లలకు టీకాలు

యైటింక్లయిన్‌కాలనీ: అల్లూరు పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నేటి నుంచి చిన్న పిల్లలకు తట్టు, రుబెల్ల నివారణ టీకాలను ఇవ్వనున్నారు. 17న మారేడుపాక ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో, 18న అల్లూరు ప్రభుత్వ పాఠశాల, స్పందన, శ్రీవైష్ణవి పాఠశాలల్లో, 21న డీవీ స్పేస్, 22న సెక్టార్-3 సింగరేణి పాఠశాల, 24న కృష్ణవేణి టాలెంట్ స్కూల్, 26న 43వడివిజన్ అల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో 28, 28 తేదీల్లో 43వడివజన్ రాజీవ్‌నగర్ తండాలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో, 31న 43వడివిజన్ హనుమాన్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో, సెప్టెంబర్ 1న 40వడివిజన్ తారకరామానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో, 4న 43వడివిజన్ మారేడుపాక అ ంగన్‌వాడీ కేంద్రంలో, 7న సంతోష్‌నగర్‌లో టీకాలను ఇవ్వనున్నారు. 10నెలల శిశు వు నుండి 15ఏళ్ళ చిన్నారి వరకు ప్రతి ఒక్కరికి టీకాలు ఇచ్చేలా తల్లిదండ్రులు స హకరించాలని, పాఠశాలల్లో టీకాలు వేసే సమయానికి తల్లిదండ్రులు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు.

రేపు గంగపుత్రుల బోనాలు

యైటింక్లయిన్‌కాలనీ: శుక్రవారం కాలనీలో బెస్త(గంగపుత్ర) సంఘం ఆధ్వర్యంలో గంగామాత బోనాలు నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షుడు గడప సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘ కార్యాలయం నుంచి పోచమ్మ గుడి వరకు జరిగే బోనాల ఊరేగింపులో గంగపుత్రులు ప్రతి ఇంటి నుంచి బోనంతో పాల్గొని విజయవంతం చేయాలని గడప సత్యనారాయణ ప్రటకనలో పేర్కొన్నారు.

కాలనీలో గుజ్జుల జన్మదినం


విద్యార్థులకు పండ్లను పంపిణీ చేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని బుధవారం పార్టీ నాయకులు కాలనీలో ఘనంగా జరుపుకున్నారు. 39వడివిజన్ మారేడుపాక లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లాకార్యదర్శి మూకిరిరాజు, పట్టణాధ్యక్షులు గుడిగందుల భూమయ్య, లింగయ్య, శ్రీనివాస్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికే ఖర్చు చేశా...

- నిధుల దుర్వినియోగం కాలేదు
- నిధుల ఖర్చులపై విచారణ చేయండి
- సస్పెండ్ అయిన జయ్యారం సర్పంచ్ రమేష్

పాలకుర్తి: పాలకుర్తి మండలం జయ్యారం గ్రామ పంచాయతీపై నిధుల దుర్వినియోగంపై సస్పెండ్‌అయిన గ్రామ సర్పంచ్ గంగాధరి రమేష్ బుధవారం వివరణ ఇచ్చాడు. గ్రామ పంచాయతీలో తాను ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని తెలిపాడు. తాను రూ.5లక్షల దుర్వినియోగానికి పాల్పడినట్టు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ తనను మూడు నెలల పాటు సస్పెండ్ చేయడంపై సర్పంచ్ స్పందిచాడు. తాను గ్రామాభివృద్ధి కోసం రూ.5లక్షల నిధులు ఖర్చు చేసినప్పటికీ ఆ నిధులు ఎంబీ రికార్డు కాకపోవడం వల్ల అధికారులు క్షేత్రస్థాయిలో రికార్డు కాకపోవడం, అధికార పార్టీ ఒత్తిడిలకు తలొగ్గి తనపై తప్పుడు నివేదిక పంపి సస్పెండ్ చేయించారని తెలిపారు. రూ.5లక్షల నిధులపై స్థానిక అధికారులు రూ.25వేల లంచం ఇవ్వాలని తనను డిమాండ్ చేయగా తాను ఇవ్వక పోవడం వల్లనే ఎంబీ రికార్డు చేయకపోవడంతోనే ఆ నిధులు ప్రభుత్వ రికార్డుల్లో చేరలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తాను ఖర్చు చేసిన రూ.5లక్షలపై నివేదిక ఇవ్వాలని ఆయన కోరాడు. విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ రాజేంద్రప్రసాద్, నాయకులు శ్రీరాముల రమేష్, రాజిరెడ్డి, భూంరెడ్డి, ముక్కళ్ల బ్రహ్మాచారి పాల్గొన్నారు.

'ఖని' మార్కెట్‌లో హమాలీల సమ్మె

కళ్యాణ్‌నగర్: కూలీ రేట్లు పెంచడటంలో హోల్‌సెల్ వ్యాపారులు మొండివైఖరి అవలంభిచడాన్ని నిరసిస్తూ బుధవారం గోదావరిఖని కూరగాయాల మార్కెట్లో హమాలీలు సమ్మెకు దిగారు. ఆర్‌ఎల్‌సీ ఎదుట పెంచిన రేట్లు అమలు చేస్తామని వ్యాపారులు ఒప్పందం చేసుకొని మూడు రోజులు గడుస్తున్నా కొత్త రేట్లు అమలు చేయడంలో మొండివైఖరి అవలంభిస్తున్నారని హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.ఏ గౌస్ ప్రధానకార్యదర్శి వెల్తూరు సదానందంలు ఆరోపించారు. తొమ్మిది నెలలుగా హమాలీల కూలీరేట్లు పెంచాలని ఆందోళనలు చేసినప్పటికీ వ్యాపారులు పట్టించుకోవడం లేదని హమాలీలపై కక్షసాధింపు ధోరణిలకు పాల్పడుతన్నారని ఆర్‌ఎల్‌సి ఎదుట ఈనెల 11 నుంచి ఒప్పందం చేసుకున్న కూలీరేట్లను పెంచుతామని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారని, దానిని దిక్కరించడం సరైందికాదన్నారు. హమాలీల సమ్మెతో దూర ప్రాంతాల నుంచి కూరగాయాలు తీసుకువచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమ్మెలో హమాలీవర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వర్, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ఎం.మల్లన్న, కండెలక్ష్మయ్య, గాలిపల్లి సతీష్, గడ్డం రాంచందర్, కిన్నెర తిరుపతి, కౌటం రవీందర్ పాల్గొన్నారు.


సమ్మె చేస్తున్న హమాలీలు

మేడిపల్లి ఓసీపీలో హైవాల్‌మిషన్ పునఃప్రారంభం


హైవాల్‌మిషన్‌ను ప్రారంభిస్తున్న జీఎం

గోదావరిఖని: మేడిపల్లి ఓసీపీలో హైవాల్ మిషన్ పునఃప్రారంభమైంది. బుధవారం ఓసీపీలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి హైవాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ హైవాల్ మిషన్ మైనింగ్ టెక్నాలజీ ద్వారా ఉపరితల గనులలో ఏమాత్రం సాధ్యం కాని బొగ్గ పొరలలో దాగి ఉన్న బొగ్గును 200 మీటర్ల పొడవు వరకు తీస్తుందని పేర్కొన్నారు. దేశంలోనే పూర్తి ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానంతో ఎంతో నాణ్యమైన బొగ్గును వెలికి తీసి బెల్టు ద్వారా బయటికి పంపుతుందన్నారు. దీని సహకారంతో మరింత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ప్రాజెక్టు అధికారి మచ్చగిరి నరేందర్, మేనేజర్ ఎం.గోవిందరావు, బేస్‌వర్క్‌షాపు డిజీఎం సూర్యనారాయణరాజు, ఎస్ఎస్ఓ రాఘవేందర్ రావు, రక్షణాధికారి తిరుపతి, సీఎంఓఏ ఆర్జీ-1 అధ్యక్షుడు పి.శ్రీనివాస్, సత్తయ్య, గౌహర్‌బేగ్‌లు పాల్గొన్నారు.

'నిరుపేద రెడ్లను ప్రభుత్వం ఆదుకోవాలి'


సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

కళ్యాణ్‌నగర్: నిరుపేద రెడ్లకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయరెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని శారదానగర్‌లో రెడ్డి సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసినా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర వర్గాల అభివృద్ధికి కోట్లాది రూపాయాలు కేటాయిస్తున్నా ఆరవై సంవత్సరాలుగా రెడ్ల అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. జిల్లాలలో ప్రాంతీయ సభలను ఏర్పాటు చేసి, మహాపాదయాత్రను చేపట్టనున్నట్టు విద్య ఉద్యోగ రిజర్వేషన్లు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. పెండ్రి నారాయణరెడ్డి, ముస్కుల భాస్కర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, చల్లా సత్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, అంజారెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజేష్	: లై
ఊర్వశి	: జయజానకినాయక
శ్రీనివాస	: నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	: ఫిదా

మరమ్మతుకు నోచుకోని రోడ్డు

● ఇబ్బంది పడుతున్న ప్రజలు

● పట్టించుకోని పాలకులు



రహదారిపై ఏర్పడ్డ గుంత

ధర్మారం: ధర్మారం మండలంలోని మల్లాపూర్ నుంచి రాయపట్నం వరకు గల రోడ్డు గుంతలు పడి ప్రమాదభరితంగా మారింది. దీంతో వాహనాదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని బాగు చేయాలని అనేక సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునేవారు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్తున్నప్పటికీ కనీసం మరమ్మతులు చేపించడం లేదు. దీంతో ఈ రహదారిపై వెళ్లేందుకు నిత్యం డ్రైవర్లు భయాందోళన చెందుతున్నారు. ఎక్కడ ఏ గుంత ఉందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. బంజేరుపల్లి-కటికెన పల్లి గ్రామాల మధ్య రహదారిపై అతి పెద్ద గుంత ఏర్పడింది. ఈ గుంతను పూడ్చాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో ఈ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్లడానికి భయపడుతున్నారు. వెల్గటూర్, ధర్మారం మండలాల నుంచి ఎక్కువగా కరీంనగర్‌కు వెళ్తుంటారు. అదేవిధంగా ఇదే రహదారి నుంచి ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఎక్కువగా వాహనాలు నడుస్తుంటాయి. ఇదే దారిలో ఆయా పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు సైతం ఆటోల్లో వెళ్తుంటారు. రోడ్డు బాగా లేకపోవడంతో ఉపాధ్యాయులు సైతం సమయానికి పాఠశాలలకు చేరుకోవడం లేదు. వివిధ ప్రైవేట్ స్కూల్ బస్సులు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయి. కరీంనగర్-రాయపట్నం రహదారిలో రాత్రి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు కు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి

- నర్సింహారెడ్డి, రైతు పత్తిపాక



గుంతలమయైన రాష్ట్ర రహదారిని మరమ్మతులు చేసేందుకు గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. ధర్మారం, చొప్పదండిలో ఎరువుల బస్తాలను కొనుగోలు చేసుకుని ట్రాక్టర్‌లో వేసుకొని పంట పొలాల వద్దకు వెళ్లాలన్న రోడ్డు బాగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

- ఎల్లారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు



రాష్ట్ర రహదారిపై రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు నివారించేందుకు గాను రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో వాటిని గమనించకపోవడం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రోడ్డుకు మరమ్మతులు చేసి బాగు చేయాలి.

పేదలకు అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి: పేదలకు అండగా నేనున్నా స్వచ్ఛంద సంస్థ పని చేస్తుందని ఆ సంస్థ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఠాకూర్ రఘువీర్‌సింగ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబాలు అయిన కనపర్తి రవళి, తుమ్మ రాణి వివాహాలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున రఘువీర్‌సింగ్ బుధవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, నాయకులు పొట్యాల మల్లేశం, ప్రధానోపాధ్యాయులు సరస్వతి, లోక రవీందర్‌రెడ్డి, లంక తిరుపతి, నర్సింహారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

బీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా సదయ్య

కాల్వశ్రీరాంపూర్: బీజేపీ బీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కిష్టంపేటకు చెందిన సల్పాల సదయ్యను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సదయ్య తెలిపారు.

ఆర్థిక సహాయం అందించాలి

ధర్మారం : మండలంలోని కటికెనపల్లిలో తల్లిదండ్రులను కోల్పోయిన దళిత కుటుంబానికి చెందిన ధనలక్ష్మికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాంపెల్లి రాజేశం కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఇంటర్వ్యూ



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం

పెద్దులు, ఎస్సీ హాస్టల్ వార్డెన్

విద్యార్థులకు మీ హాస్టల్‌లో స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారా?

మా హాస్టల్‌లో విద్యార్థులకు ప్రతి రోజు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

హాస్టల్‌లో ప్రస్తుతం 70 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 30 ఖాళీలు ఉన్నాయి. ఎస్సీలకు సంబంధించిన ఖాళీలు ఉన్నాయి. ఆసక్తి గలవారు సంప్రదించవచ్చును.

మరుగుదొడ్లకు మరమ్మతులు ఉన్నాయా?

ప్రస్తుతం కొన్ని మరుగుదొడ్లు మరమ్మతులు చేయాల్సిఉంది. ప్రస్తుతం మరుగుదొడ్లు విద్యార్థులకు సరిపోతున్నాయి.

- కాల్వశ్రీరాంపూర్

తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలో బుధవారం విద్యార్థులతో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఈ వ్యాక్సిన్‌పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాదాసి సతీష్ మాట్లాడుతూ ఒకటి నుంచి 15 సంవత్సరాల వయస్సున్న పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. అనారోగ్యాలకు గురికాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వ్యాక్సిన్ ఈనెల 17న ఆయా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వేయనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఏఎన్ఎంలు సరోజన, వినోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల: మండల కేంద్రంలో బుధవారం మిజల్స్, రుబెల్ల టీకాపై ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం నుంచి మండలంలోని ప్రతి గ్రామంలో 9 నుంచి 15 యేళ్ల వారికి మిజల్స్, రుబెల్లా వ్యాక్సిన్లు వేయడం జరుగుతుందని డాక్టర్ దీప్తి తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, అలాగే ఆసుపత్రి పరిధిలోని 4601 మంది చిన్నారులకు శిక్షణ పొందిన వైద్యసిబ్బందితో ఈ వ్యాక్సిన్లు వేయనున్నట్లు తెలిపారు. జలుబు, జ్వరం, దద్దుర్లతో మొదలుకాగానే ఈ వ్యాక్సిన్లు ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రవీంద్రకుమార్, సిబ్బంది క్రిస్టీయాన, సాగర్, సమ్మక్క, కృష్ణవేణి, సుధారాణి, రాజేశ్వరి, మాదవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గుజ్జుల జన్మదిన వేడుకలు

పెద్దపల్లి టౌన్: మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి 59వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం బీజేపీ కార్యకర్తలు కేక్ కట్ చేశారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు పల్లె సదానందం, నాయకులు కాసర్ల జనార్దన్‌రెడ్డి, పిన్నింటి రాజు, క్రాంతి, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ధర్మారం: స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి మేడవేని శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు దొనికెని తిరుపతి,సింగిల్‌విండో చైర్మన్ రాంగోపాల్‌రెడ్డి, ధర్మారం ఉపసర్పంచ్ సలాది చంద్రయ్య, దేవి రజనికాంత్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు జంగ శ్రీనివాసరెడ్డి, దొమ్మటి శ్రీనివాస్, అల్లం రాజయ్య, ఎండి రఫీ, జంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎర్రోల రాములు, ఉపసర్పంచ్ కొత్త శ్రీనివాస్, ఆసంపెల్లి లచ్చయ్య, వేల్పుల రాంమూర్తి, ఆరెల్లి స్వామి పాల్గొన్నారు.

ఓదెల: మండల కేంద్రంతో పాటు పొత్కపల్లి, కొలనూర్, గుంపుల, మడక గ్రామాలలో బీజేపీ, బీజేవైఎం నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.



సుల్తానాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కామని రాజేంద్రప్రసాద్, రాజ్‌కుమార్, రాజేష్, బండ ఓదెలు కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. కొదురుపాక దేవునిపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బీజేవైఎం నాయకుడు చాతరాజు రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కనుకులలో గాండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు:మండల కేంద్రంతోపాటు ర్యాకల్‌దేవుపల్లి, ముప్పిరితోటల్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల బీజేవైఎం అధ్యక్షుడు వెంకటరమణరావు, జిల్లా బీసీ మోర్చా అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

● పెద్దపల్లి బల్లార్షా వైపు

దక్షిణ్ ఎక్స్‌ప్రెస్	ఉదయం	2.22 గంటలు
రామగిరి ప్యాసింజర్	ఉదయం	6.16 గంటలు
మానేరు పుష్‌పుల్	ఉదయం	8.30 గంటలు
ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్	ఉదయం	11.30 గంటలు
కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	ఉదయం	11.35 గంటలు
పాట్నా సూపర్‌ఫాస్ట్	మధ్యాహ్నం	12.55 గంటలు
లోకమ్యాన తిలక్(ప్రతిశనివారం)	సాయంత్ర	06.32గంటలు
ఏపీ ఎక్స్‌ప్రెస్	సాయంత్రం	06.11గంటలు
అండమాన్ (ఆది, బుధ, గురు)	రాత్రి	06.55 గంటలు
లక్నో సూపర్‌ఫాస్ట్ (మంగళ, శని)	రాత్రి	06.55 గంటలు
భాగ్యనగర్ ప్యాసింజర్	రాత్రి	07.00 గంటలు
విజయవాడ-పెద్దపల్లి ప్యాసింజర్ (మంగళ, శుక్ర)	రాత్రి	07.30 గంటలు
జగిత్యాల-పెద్దపల్లి ప్యాసింజర్ (మంగళ, శుక్ర)	రాత్రి	10.00 గంటలు
అజ్ని(నాగపూర్)ప్యాసింజర్	రాత్రి	10.35 గంటలు

● పెద్దపల్లి కాజీపేట్ వైపు:

భాగ్యనగర్ ప్యాసింజర్	ఉదయం	5.40 గంటలు
అజ్ని(నాగపూర్)ప్యాసింజర్	ఉదయం	7.40 గంటలు
విజయవాడ పుష్‌పుల్(బుధ, శని)	ఉదయం	8.00 గంటలు
ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్	మధ్యాహ్నం	12.05గంటలు
లోకమ్యాన తిలక్(శనివారం)	మధ్యాహ్నం	12.50గంటలు
సింగరేణి ప్యాసింజర్	మధ్యాహ్నం	01.55గంటలు
కాగజ్‌నగర్ ప్యాసింజర్	మధ్యాహ్నం	03.55గంటలు
లక్నో సూపర్‌ఫాస్ట్ (మంగళ, శుక్ర)	సాయంత్రం	04.51గంటలు
అండమాన్ (ఆది, సోమ, గురు)	సాయంత్రం	04.52గంటలు
రామగిరి ప్యాసింజర్	సాయంత్రం	05.20గంటలు
ఏపీ ఎక్స్‌ప్రెస్	సాయంత్రం	06.54గంటలు
పాట్నా సూఫర్‌ఫాస్ట్	రాత్రి	05.57 గంటలు
తిరుపతి సూపర్‌ఫాస్ట్(గురు,ఆది)	రాత్రి	08.05 గంటలు
దక్షిణ్ ఎక్స్‌ప్రెస్	రాత్రి	11.55 గంటలు

● పెద్దపల్లి కరీంనగర్ వైపు:

తిరుపతి ఎక్స్‌ప్రెస్ (ఆది, గురువారం)	ఉదయం	9.45గంటల
పుష్‌పుల్	మధ్యాహ్నం	1.40గంటల
పుష్‌పుల్ (మంగళ, శుక్రవారం) (జగిత్యాల వయా లింగపేట్)	రాత్రి	7.40 గంటలకు

సినిమా గైడ్

సంగీత -ఫిదా

శ్రీనివాస- జయజానకినాయక

కాంగ్రెస్ గూటికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు



రాజేష్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న శ్రీధర్‌బాబు

పెద్దపల్లి టౌన్: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు సెగ్గెం రాజేష్‌ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లుగా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ హయంలో నిర్మించిన ఇళ్లను తామే కట్టించినట్లుగా టీఆర్ఎస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో శశిభూషన్‌కాచే, అంతటి అన్నయ్యగౌడ్, గోమాస శ్రీనివాస్, చేతి ధర్మయ్య, కొత్త శ్రీనివాస్, అక్బర్‌అలీ, చల్ల నారాయణరెడ్డి, మహంకాళి స్వామి, శ్రీనివాస్, ఈర్ల కొమురయ్య, మంథని నర్సింగ్, బండారి సునిల్‌గౌడ్, కొండి సతీష్, నల్లగొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూసాలలో వైద్యశిబిరం

సుల్తానాబాద్: మండలంలోని పూసాల గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఉచిత మోగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వల్స నీలయ్య తెలిపారు. లయన్స్ క్లబ్, కరీంనగర్‌కు చెందిన మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పూసాలలో నిర్వహించనున్న ఉచిత మోగా వైద్య శిబిరంలో ఉచితంగానే జనరల్ చెకప్ పరీక్షలు, ఈసీజీ, బీపీ, మధుమేహం, వ్యాధులకు పరీక్షించడం జరుగుతుందన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

సుల్తానాబాద్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందుటకు దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 18 వరకు పెంచినట్లు సుల్తానాబాద్ ఎంపీడీఓ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నాలుగు రోజులు వరుసగా సెలవులు రావడంవల్ల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోలేక పోయారని, వారి సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ నెల 18 వరకు గడువు పొడగించిందన్నారు.

రేపటి నుంచి క్రీడా పోటీలు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కుమారస్వామి తెలిపారు. 14 సంవత్సరాల విభాగంలో 6,7,8 తరగతులు చదువుతున్న బాలబాలికలు 2004లోపు జన్మించిన వారై ఉండాలన్నారు. 9, 10 చదువుతున్న వారు 2001లోపు జన్మించిన వారై ఉండాలన్నారు. ఈ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు.

నేడు ఎస్టీయూ సమావేశం

పెద్దపల్లి కల్చరల్: రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ప్రథమ కౌన్సిల్ సమావేశాన్ని మంథనిలోని సీతారామ సేవాసదన్‌లో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ ఒక ప్రకనటలో తెలిపారు. జిల్లా శాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఆత్మీయ అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు భుజంగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడిపెల్లి సదానంద్‌గౌడ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందరూ సకాలంలో పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి ఓపెన్ ఇంటర్, టెన్త్‌లో ప్రవేశాలు

సుల్తానాబాద్: 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి గురువారం నుంచి ఓపెన్ ఇంటర్, ఓపెన్ పదో తరగతిలో చేరేందుకు ప్రవేశాలు ప్రారంభమవుతాయని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ రఘుకిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. 14 ఏళ్లు నిండి ఎలాంటి విద్యార్హత లేని వారు నేరుగా ఓపెన్ టెన్త్ రాయడం కోసం ప్రవేశం పొందవచ్చన్నారు. ఓపెన్ ఇంటర్‌కు మాత్రం కనీసం పదో తరగతి పాసై ఉండాలన్నారు. ఇంటర్‌లో సైన్స్, మ్యాథ్స్, సోషల్, కామర్స్ విభాగాల్లో ప్రవేశాలు ఉన్నాయన్నారు. 14 సెప్టెంబర్‌లోగా ప్రవేశాలు పొందవచ్చన్నారు. వివరాలకోసం 9908671687 లో సంప్రదించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించేదెప్పుడు..?

● ఏళ్లు గడిచినా అందని డబ్బులు ●ఆందోళనలో లబ్ధిదారులు ● బిల్లుల కోసం ఎదురుచూపులు

జూలపల్లి : గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలంలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో నిధులు మంజూరుకాలేవు. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 2013లో మండలంలో 78 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. అధికారుల లెక్కల ప్రకారం జూలపల్లిలో 12, కాచాపూర్‌లో 8, కుమ్మరికుంటలో 10, నాగులపల్లిలో 1, పెద్దాపూర్‌లో 23, తేలుకుంటలో 7, వడుకాపూర్‌లో 11, వెంకట్రావుపల్లిలో 6 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. అధికారులు మండలంలోని 78 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందించారు. దీంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను వివిధ దశల్లో పూర్తి చేసుకుని బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. కానీ ఆ తదనంతరం ఏర్పడిన పరిస్థితుల్లో 2014లో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక ఇంటి నిర్మాణ బిల్లులు నత్తనడకలో సాగి ఆగిపోయాయి. ఏళ్లు గడిచినా బిల్లులు రాకపోవడంతో వాటికి ఎప్పుడు మోక్షం కలుగుతుందోనని బాధిత లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కాగా అనధికారికంగా నిర్వహించిన లెక్కల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనవారు ఎక్కువగానే ఉంటారని బాధితులు వాపోతున్నారు. కొందరు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టినప్పటికీ అధికారుల సర్వేలో మాత్రం నిర్మాణాలు చేపట్టలేదనే నివేదికలను ఉన్నతాధికారులకు నివేదించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇలా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను తూతూ మంత్రంగా సర్వేలు నిర్వహించిన అధికారులు చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.




వడుకాపూర్‌లో బేస్‌మెంట్ వరకే పూర్తయిన లక్ష్మీశంకరయ్య ఇంటి నిర్మాణం

వడుకాపూర్ గ్రామానికి చెందిన యాడారం లక్ష్మీశంకరయ్య అనే వికలాంగుడు ఇంటి నిర్మాణాన్ని బేస్‌మెంట్ వరకు నిర్మించినప్పటికీ అధికారుల సర్వేలో మాత్రం నిర్మాణాన్ని ఇంకా మొదలు పెట్టలేదని సర్వేలో నమోదు చేయడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించి తమను ఆదుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అప్పు చేసి ఇళ్లు నిర్మించుకున్నా..

- కన్నం రాజేల్లయ్య, వడుకాపూర్



టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. అప్పటి నుంచి ఇంటి నిర్మాణం మొదలు పెట్టి సంవత్సర క్రితమే పూర్తి చేశాను. ఇప్పటి వరకు బిల్లు రాలేదు. అప్పు చేసి ఇళ్లు నిర్మించుకున్నాను.

ఆరు వేలు మాత్రమే వచ్చాయి

- ఇంజపూరి లచ్చయ్య, వడుకాపూర్



ఇంటి నిర్మాణం పూర్తయింది. కానీ గతంలో ఆరువేలు మాత్రమే ఇచ్చారు. బిల్లు కోసం అందరిని అడుగుతున్నాం. ఎవరూ జవాబు చెప్పడం లేదు. అప్పులు చేసి ఇల్లు కట్టాను. వడ్డీలు పెరిగి పోతున్నాయి. మా గోస ఎవరికీ చెప్పాలి.

రెవెన్యూ రికార్డులు సవరణ చేస్తున్నాం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: వ్యవసాయ భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు సవరణ చేస్తున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీఆర్వోతో సమావేశం ఏర్పాటు చేశారు. మ్యాన్‌వెల్ పహణి, ఆన్‌లైన్ పహణిలో ఒకే విధంగా ఉండేలా కలెక్టర్ వీఆర్వోలను ఆదేశించారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే జరిగినప్పుడు రైతులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో వన్‌బీలో ఖాతాలో పెరిగాయన్నారు. ఒకే సర్వే నెంబర్, ఒకే భూమిపై ఒకరికంటే ఎక్కువగా పేర్లు ఉండటంతో ఖాతాలు ఎక్కువగా ఉండటం జరిగిందన్నారు. రైతుల భూముల వివరాలు వీఆర్వోలు రెవెన్యూ రికార్డులు సరిగా సేకరించకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తాయన్నారు. వ్యవసాయ భూములపై సీఎం కేసీఆర్ సవరణ చేయడానికి ప్రతిరోజు రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. 11 వేల సర్వే నెంబర్లలో 6200 సబ్‌డివిజన్ రికార్డు చేయబడినాయన్నారు. మండలంలో 27310 సబ్‌డివిజన్లు సవరణ చేయబుతున్నాయన్నారు. తహసీల్దార్ రాంమోహన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

వీఆర్వోపై ఫిర్యాదు

కమాన్‌పూర్ : మండలంలోని గుండారం గ్రామ వీఆర్వోపై గ్రామానికి చెందిన ఇరుగురాల కననకయ్య అనేరైతు మంగళవారం జిల్లా ఇన్‌చార్జ్ కలెకర్ ప్రభాకర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. గుండారం గ్రామ శివారులో గల 174 సర్వేనెంబర్‌లో గల తన భూమిని సర్వేచేయించి హద్దులు చూపించాలని పలుమార్లు విన్నవించుకున్న 20వేలరూాయలు ఇస్తేనే సర్వే చేస్తానని డిమాండ్ చేస్తున్నాని తెలిపారు. ఇప్పటికైన తన భూమిని సర్వేచేయించి హద్దులు చూపించాలని ఇన్‌చార్జ్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. .

బాధిత కుటుబానికి సహాయం

ఎలిగేడు: మండల కేంద్రంలోని శ్రీశ్రీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు వల్స శ్రీనివాస్ ఇటీవల మృతిచెందాడు. బుధవారం మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో వారికి ఈ బియ్యాన్ని అందించామన్నారు. వీరికి కొంత సహాయం అందించామన్నారు.

తట్టు, రుబెల్లా టీకాలపై అవగాహన

పెద్దపల్లి టౌన్: తట్టు, రుబెల్లా టీకాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ జిల్లా 320 జీ గవర్నర్ లయన్ ప్రమోద్ కుమార్ రెడ్డి బెలూన్, ఫ్లెక్సీ, కరపత్రాలతో అవగాహన కల్పించేలా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 గురువారం నాడు 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు పిల్లందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఇండియన్ గవర్నమెంట్‌కు ఈ వ్యాక్సిన్ కోసం కోట్ల రూపాయలను ఇవ్వటంతోపాటు ప్రజలకు అవగాహన ప్రచారం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌గవర్నర్ లయన్ డాక్టర్ విజయ, మాజీ గవర్నర్ వెంకటేశ్వర్‌రావు, జోన్ చైర్మన్ కావేటి రాజగోపాల్, ప్రసిడెంట్ శ్రీనాథ్‌కుమార్, అల్లెంకి శ్రీనివాస్, దూడం కనుకయ్య, కజ్జపు భగవాన్, బాధం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



బెలూన్స్‌ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	87.00	93.00
విత్‌స్కిన్	139.00	141.00
స్కిన్‌లెస్	166.00	171.00
బోన్‌లెస్	302.00	320.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

జమ్మికుంటలో టాస్క్‌ఫోర్స్ దాడులు

● 600లీటర్ల పల్లి నూనె సీజ్ చేసిన అధికారులు ● రూ.10లక్షల విలువ చేసే కాలం చెల్లిన సరుకులు స్వాధీనం

● రూ.లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టివేత

జమ్మికుంట: పట్టణంలో జరుగుతున్న కల్తీ దందాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. బచ్చు వీరుమల్లు ఆయిల్ మిల్లులో తనిఖీలు నిర్వహించిన అధికారులకు పల్లి నూనె తయారీలో పటిక ఉపయోగించడం చూసి కంగు తిన్నారు. బిల్ బుక్‌లు, పలు రికార్డులు పరిశీలించారు. పల్లి నూనె శాంపిల్స్ సేకరించి, సుమారు 600ల లీటర్ల నూనెను సీజ్ చేశారు. మిల్లు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. అనంతరం బొమ్మలగుడి సమీపంలోని గణేష్ ఫ్లోర్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. 300ల కిలోల కారం, 20కిలోల పసుపులో కల్తీ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధాణకు వచ్చి స్వాధీనం చేసుకున్నారు. పాత అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని రెండు సంపత్ పాన్ షాపుల్లో దాడులు నిర్వహించి రూ.లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పాత రైల్వే గేట్ సమీపంలోని మహేశ్వర కిరాణంలో 5క్వింటాళ్ల రేషన్ బియ్యం, 18లీటర్ల కిరోసిన్, రూ.5వేల విలువ గల గుట్కా ప్యాకెట్లు, మిర్యాలకారి రాజు అనే వ్యక్తి వద్ద 80 లీటర్ల కిరోసిన్ పట్టుకున్నారు. మండలంలోని రామన్నపల్లి గ్రామంలో కల్తీ ఆయిల్, క్యాన్సర్ కారక కెమికల్స్ ఉపయోగిస్తూ తినుబండరాలు తయారు చేస్తున్న పాండు కన్ఫెక్షనరి షాపులో తనిఖీలు చేపట్టి రూ.లక్ష విలువ చేసే సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని కొండి రమేష్‌కు చెందిన ఆర్ఎస్‌కే ఏజెన్సీపై దాడి చేశారు. కాలం చెల్లిన సరుకులు కొనుగోలు చేసి వాటిపై ఉన్న లేబుల్స్‌ను తొలగించి, తాను తయారు చేసుకున్న లేబుల్స్‌ను అంటించడం, కాలం చెల్లిన సరుకులను పెద్ద ఎత్తున నిల్వ చేయడం, వాటిని బయట షాపుల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రూ.10లక్షల సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీలో పెద్దఎత్తున తీసుకువచ్చిన నకిలి అల్లంను షాపుల్లో విక్రయిస్తున్న సమాచారం అందుకున్న అధికారులు ట్రాలీతో సహా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అమృతశ్రీలు మాట్లాడుతూ జమ్మికుంటలో పెద్దఎత్తున కల్తీ దందా సాగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్ఎస్‌కె ఏజెన్సీస్‌లో పెద్దఎత్తున కాలం చెల్లిన సరుకులు లభ్యమైనట్లు తెలిపారు. వాటి అన్నింటిని దగ్ధం చేయనున్నట్లు తెలిపారు. బచ్చు వీరమల్లయ్య ఆయిల్ మిల్లులో పటిక ఉపయోగించి ఆయిల్ తయారు చేయడం దారుణమన్నారు. సేకరించిన శాంపిల్స్‌లను ల్యాబ్‌కు పంపిస్తామని, రిపోర్ట్ వచ్చిన వెంటనే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు కిరణ్, నాగరాజు, సిబ్బంది బండి రవి, తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

● స్థానిక అధికారుల ఉత్తుత్తి తనిఖీలు

పట్టణంలోని టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీల్లో రూ.లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టుబడడంతో స్థానిక అధికారుల తనిఖీలు ఏ మేర ఉన్నాయో తేటతెల్లం అవుతున్నాయి. కేవలం రెండు పాన్ షాపుల్లో దాడులు చేస్తేనే గుట్కా, అంబర్ లాంటి ప్యాకెట్లు ఇంత పెద్దఎత్తున పట్టుబడ్డాయంటే, మిగితా కొన్ని పాన్ షాపులు, హోల్‌సెల్ కిరాణ షాపుల్లో తనిఖీలు చేస్తే గుట్కాలు ఏ మేర పట్టుబడుతాయో తెలుస్తుందన్నారు.

శాతవాహన యూనివర్సిటీకి

వైస్‌చాన్స్‌లర్‌ను నియమించాలి

రాష్ట్ర బీసీ యుజవన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెల్లపల్లి రాజ్‌కుమార్ డిమాండ్

టవర్‌సర్కిల్: నగరంలోని శాతవాహన యూనివర్సిటీకి వెంటనే వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలని రాష్ట్ర బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెల్లపల్లి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు సర్దార్ రణధీర్‌సింగ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెల్లపల్లి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీకి రెండు సంవత్సరాల నుంచి రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్ లేనందున పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, సకాలంలో పరీక్షల నిర్వహణ జరగడం లేదన్నారు. సకాలంలో పరీక్ష ఫలితాలు విడుదల చేయడం లేదని, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని గత కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని, యూనివర్సిటీలో నూతన కోర్సులు ప్రవేశ పెట్టడంలో అధికారులు చొరవ చూపడం లేదన్నారు.

అదే విధంగా యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌ను నియమించినట్లయితే యూనివర్సిటీలో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రెగ్యులర్ చాన్స్‌లర్, పాలక మండలిని నియామకం వల్ల కళాశాలలు అభివృద్ధి చెందగలవన్నారు. 200 మంది ఉండాల్సిన బోధన సిబ్బంది రెగ్యులర్, అవుట్ సోర్సింగ్, దినసరి సిబ్బందితో కలిపి బోధనేతర సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 129 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని సిబ్బందిని భర్తీ చేయాలని, అదే విధంగా వైస్ చాన్స్‌లర్‌ను నియామకం చేయాలని బీసీ యువజన సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, నగర ప్రధాన కార్యదర్శి అన్నారపు సాయికుమార్, నగర ఉపాధ్యక్షుడు హరిరామకృష్ణ, శివ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసులో జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: అత్యాచారయత్నం కేసులో స్థానిక కోతిరాంపూర్‌కు చెందిన భల్లు వెంకటేశ్(30)కు రెండేళ్ల జైలుశిక్షతోపాటు 1500 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కుషా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు... స్థానిక సుభాష్‌నగర్‌కు చెందిన యువతి(26) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నిషియన్‌గా విధులు నిర్వర్తిస్తుంది. 2016 ఆగస్టు 13 రోజున మధ్యాహ్నం సదరు యువతి యదావిధిగా విధుల్లో ఉండగా స్థానిక కోతిరాంపూర్‌కు చెందిన భల్లు వెంకటేశ్(30) రూంలోకి చొరబడి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. యువతి కేకలు వేయగా రూం నుంచి పారిపోయాడు. ఈ విషయమై కరీంనగర్ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ చంద్రశేఖర్ నిందితుడు భల్లు వెంకటేశ్‌పై సెక్షన్లు 448, 342, 354 ఐపీసీ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేవీ వేణుగోపాల్‌రావు సాక్షులను విచారించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా విధించారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని యువకుడి మృతి

వైటింక్లయిన్‌కాలనీ: టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి కాలనీలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందల రాకేష్(24) అనే యువకుడు మృతిచెందాడు. పోస్టాఫీస్ ఏరియాలో తన స్నేహితులైన మాదాసు మల్లేష్, సార్ల నరేష్‌లతో కలసి ఒకే బైక్‌పై చిల్డ్రన్స్ పార్క్‌వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఈక్రమంలో బైక్ పక్కన చెత్తకుండీకి తగలడంతో రాకేష్ తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. రాకేష్‌తో సహా బైక్‌పై ఉన్న మల్లేష్, నరేష్‌లకు స్వల్పగాయాలయ్యాయి.

సిబ్బంది గాయపడ్డవారిని గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాకేష్ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ తరలించే క్రమంలో బసంత్‌నగర్ వద్ద మృతి చెందాడు.

గూడ్సు రైలు ఢీకొని 27 గొర్రెల మృతి

మెట్‌పల్లి: మండలంలోని చింతలపేట గ్రామశివారులో ఓ గూడ్సు రైలు ఢీకొని బుధవారం 27 గొర్రెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన గాజన వేని ఎర్రమల్లయ్య అను వ్యక్తి ఎప్పటి మాదిరిగానే గొర్రెలను గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. కరీంనగర్ నుంచి నిజామాబాద్ వై పునకు వెళుతున్న ఓ గూడ్సు రైలు చింతల పేట శివారులో పట్టాలు దాటుతున్న పలు గొర్రెల ను ప్రమాదవశాత్తు ఢీకొంది. సంఘటనలో 27 గొర్రెలు అక్కడి కక్కడే మృతిచెందాయి.

వీటి విలువ సుమారు రూ. 2 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి పరిహారం ఇప్పించాలని బాధిత కాపరి ఎర్రమల్లయ్య కోరుతున్నాడు.



ఆంధ్రాబ్యాంక్ వద్ద నగదు చోరీ

- మహిళ చేతిలో నుంచి రూ. 18 వేలు అపహరణ

మెట్‌పల్లి: పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్‌లో గల ఆంధ్రాబ్యాంక్‌లో బుధవారం చోరీ ఘటన చోటు చేసుకోంది. ఓ మహిళ చేతిలో నుంచి చాకచక్యంగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రూ. 18 వేల నగదును అపరహరించుకవెళ్లారు. మండలంలోని ఆరపేట గ్రామానికి చెందిన శ్రీరామ్ సమాఖ్య మహిళ మండలి సభ్యురాలైన శ్రీరామ కవిత లక్ష రూపాయలను ఖాతాలో జమచేయడాని కి ఆంధ్రాబ్యాంకుకు వచ్చింది. చేతిలో నగదుతో క్యూలో ఉన్న మహిళను గమనించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెతో మాటలు కలిపారు. డబ్బులు తక్కువగా ఉన్నాయని లెక్కించి ఇస్తామని ఆమెను నమ్మించారు. లెక్కపెట్టినట్లుగా నటిస్తూ రూ. 18వేలు చాకచక్యంగా అపహరించుకెవెళ్లారు. కౌంటర్ వద్దకు వెళ్లిన మహిళ నగదులో రూ. 18 వేలు తక్కువగా రావడంతో లబోదిబోమంది. సంఘటనపై మెట్‌పల్లిలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత మహిళ పేర్కొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



దొంగ అరెస్ట్‌ను చూపుతున్న సీఐ

రాయికల్: రాయికల్ మండలంలో పలు దొంగతనాలకు పాల్పడిన సయ్యద్‌అజామ్‌ను బుధవారం రాయికల్‌లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్‌చౌదరి తెలిపారు. రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్‌జిల్లాకు చెందిన సయ్యద్‌అజామ్‌రాయికల్ మండలంలో ఇటీవల రెండిళ్లలో చోరీకి పాల్పడ్డాడు. చోరీ చేసిన బంగారంను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులకు సమాచారం రావడంతో రాయికల్‌లో పోలీసులు పట్టుకున్నారు. అతని వద్దనుంచి రెండున్నర తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనంతోపాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివకృష్ణ, కానిస్టేబుల్ రాజేంధర్ తదితరులు ఉన్నారు.

ఆటో బోల్తా ఆరుగురికి గాయాలు

మానకొండూర్ : మండలంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులకు బుధవారం గాయాల య్యాయి. హుజురాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న ఆటో మానకొండూర్ సమీపంలో వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారిపై సైకిల్‌ను తప్పించభోయి అదుపుతప్పి ఆ టో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన కొండు స్వర్ణలత, కొండు స్వరూప, కొండు సూరవ్వ, వేగురుపల్లికి చెందిన పత్తెం రమేశ్, తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ముఖరం, సైదాపూర్ మండలం గుజ్జులపల్లికి చెందిన జెప్పలకు మారస్వామిలకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక హెడ్‌కానిస్టేబుల్ తిలక్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

బోయినపల్లి : బోయినపల్లి మండలం నీలోజిపల్లి ఆర్‌అండ్ ఆర్ కాలనీలో కూలీని ఇంటి నిర్మాణదారుడు కులం పేరుతో దూషించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ బుధవారం విచారణ జరిపారు. నీలోజిపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో అనుముల బాలకిషన్ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. అయితే నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన శివయ్య అనే వ్యక్తి బాలకిషన్‌తో ఇంటి రంగులను వేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు శివయ్యను కులం పేరుతో బాలకిషన్ దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డీఎస్పీ విచారణ జరిపారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ మాధవి, ఎస్ఐ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

గంజాయి పట్టివేత?

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ వద్ద బుధవారం రోజున ఇద్దరు వ్యక్తుల నుంచి నాలుగు కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేసన్‌కు తరలించినట్లు తెలిసింది. దీనిపై పోలీసులు అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

గాయాలు నిజమే...

● నేరెళ్ల బాధితుల కేసులో హైకోర్టు వ్యాఖ్య
● చికిత్స వివరాలు సమర్పించాలి
● రెండు వారాలకు కేసు వాయిదా

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరెళ్ల బాధితుల కేసును హైకోర్టు బుధవారం విచారించింది. బాధితులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అందించిన నివేదికను ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించింది. వైద్యుల నివేదికలో గాయాలు బాగా అయినట్లుగా వెల్లడి కావడం చర్చనీయాంశమయింది. కోర్టు అందరికీ ఒకే చోట ఇంతగా గాయాలు ఎందుకయ్యాయని ప్రశ్నించినట్లు న్యాయవాదులు తెలిపారు. ఎస్‌ఐ రవీందర్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశామని ప్రభుత్వం తరపు న్యాయవాది వివరించారు. దీనిపై స్పందించిన హైకోర్టు సస్పెండ్ చేసిన దానిపై పూర్తి వివరాలు ఇవ్వాలని కరీంనగర్ డీఐజీని ఆదేశించింది. డీఐజీని సుమోటోగా ఈ కేసులో చేర్చింది. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పూర్తి మెడికల్ రిపోర్టును


ఆసుపత్రిలో నేరెళ్ల బాధితుల పరామర్శిస్తున్న నాయకులు (ఫైల్)

కూడా రెండు వారాల్లో ఇవ్వాలని కరీంనగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించింది. దీంతోపాటు కరీంనగర్ జైలులో వారెంట్ గాయాలకు సంబంధించిన పూర్తి రిపోర్టు ఇచ్చే విధంగా జైలర్‌కు ఆదేశాలు ఇచ్చింది. బాధితుల తరపు న్యాయవాది ఈ ఘటనలో ఎస్పీ విశ్వజిత్ కీలక సూత్రధారని వివరించగా పూర్తి నివేదికలు వచ్చిన తరువాత విచారణ జరుపుతామని హైకోర్టు తెలుపుతూ రెండు వారాలకు కేసును వాయిదా వేసింది.

నేరెళ్ల బాధితుల డిశ్చార్జి

వేములవాడ: వేములవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులు డిశ్చార్జి అయ్యారు. నేరెళ్ల ఘటనలో జైలుకు వెళ్లివచ్చిన ఎనిమిది మంది వేములవాడను వదిలిపెట్టి వెళ్లరాదని కోర్టు షరతు విధించడంతో ఈ నెల 2వ తేదీన వారు వేములవాడకు చేరుకున్నారు. వారిలో పెంటబాన య్య, కోల హరీష్, పసుల ఈశ్వర్, బత్తుల మహేశ్, గంధం గోపాల్, చెప్యాల బాలరాజులు చికిత్స కోసం డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చేరారు. బాధితుల పరిస్థితి కొంత మెరుగవడంతో బుధవారం వైద్యులు డిశ్చార్జి చేశారు. ఈ మేరకు వీరు బద్దిపోచమ్మ వీధిలోని ఓ ప్రైవేటు లాడ్జీలో ప్రస్తుతం ఆశ్రయం పొందారు.

కోర్టుల్లో నిఘా నేత్రం

కరీంనగర్ లీగల్: కోర్టుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కోర్టు లకు నిత్యం వివిధ రకాల కేసులలో ప్రజలు హాజ రవుతుంటారు. వారిలో పిక్‌పాకెట్ దొంగల నుంచి హత్య కేసుల్లో నిందితుల వరకు ఉంటారు. ఇలాంటి నేరస్థులపై నిఘాతోపాటు కోర్టుల్లో జరిగే విచారణ, కోర్టు సిబ్బంది గదుల్లో పనితీరుపై పర్యవేక్షణ నిమి త్తం కోర్టు ఆవరణ, కారిడార్, కోర్టు హాళ్లలో సీసీ కెమె రాల ఏర్పాటుకు హైకోర్టు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో సీసీ కెమెరాలు ఎన్ని అవసరమవుతాయి...? వాటికి సంబంధించి ఎంత డబ్బు అవసరమవుతుంది..? అనే విషయాలపై సీసీ కెమెరాలను సప్లై చేసే సంస్థల ద్వారా తెలుసుకుని వివరాలు పంపించాలని ఇటీవల హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా కోర్టులకు సంబంధించిన వివరాలను హైకోర్టుకు తెలియజేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

డిమాండ్ల సాధనకు సెర్ప్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం

సుభాష్‌నగర్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో పనిచేస్తున్న ఉద్యోగులు మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ల సాధన కోసం బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు మండల స్థాయిలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తామందరికి 4 వేల నుంచి 7 వేల రూపాయల జీతం ఇస్తున్నారని, చాలీ చాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్నామని వాపోయారు. అందరికీ హెచ్‌ఆర్ పాలసీ కల్పించాలని, ఆరోగ్య భద్రత, బీమా, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అకౌంటెంట్లు, ఆపరేటర్లకు 18,500 రూపాయలు, అటెండర్లకు 10,500 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్లను సకాలంలో తీర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్రవంతి, కోశాధికారి శివ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉద్యోగులు వేముల కిశోర్, స్రామ్రాట్, యాకుబ్, కవిత, రమ్య, కృష్ణవేణి, చంద్రమోహన్, జ్యోతి, శ్రీదేవి, భాగ్య, అనిల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ వద్దని ధర్నాలు చేయండి..

● దేశమంతా ఫొటోలు చూడాలి ● సీఎం సార్‌కు వినబడాలంటే రోడ్డెక్కాలే..
● రైతులతో పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: దయచేసి ఏమను కోవద్దు.... ఒకపని చేయండి ఇది వరకు కరెంట్ లేదని ధర్నా చేశారు.. ఇప్పుడు కరెంట్ వద్దని ధర్నాలు చేయండి. ఇది ఎవరో అన్న మాటలు కాదు పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావు రైతులకు ఇచ్చిన సలహా ఇది.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో ఒక శుభకార్యానికి మంత్రి వచ్చారు. ఆ ఊరిలో ఉన్న రైతులందరూ మా ఊరికి మంత్రి వస్తుండు 24 గంటల కరెంట్‌తో బోరుబావుల్లో నీళ్లని కొందరు గుంజేయ్యవట్టిరి.. మంత్రికి చెప్పి కరెంట్ పాత లెక్కల ఇప్పవమని అడుగుదామని వచ్చిండ్రు, మంత్రికి రైతులు వినతిపత్రం ఇవ్వబోతే కాగితాలు వద్దంటూ రైతులతో కాసేపు సంభాషించారు. కరెంట్ వద్దని నా కోసం ధర్నాలు చేయాలని మంత్రి అనడంతో మేము రైతులం ధర్నాలు చేస్తామా సార్ అన్నారు. మంత్రి కేటీఆర్ కల్పించుకొని నేను జెప్పేది ఇనుండ్రి అని మూడేండ్ల కిందట కిరణ్‌కుమార్‌రెడ్డి కరెంట్ రాదని అన్నారు. ఇప్పుడు రైతులే వద్దనే కాడికి వచ్చింది. దేశమంతా ఇది సూడాలే. ఇది నీది నాది పంచాయతీ కాదు. దేశమంతా చూసి ఇదెక్కడి కథ ప్రభుత్వం కరెంట్ ఇస్తామంటే వీళ్లు వద్దనడం ఏమిటని అనుకోవాలే. ఒకప్పుడు రైతులు కరెంట్ సబ్‌స్టేషన్‌లు పగులగొట్టిర్రు


రైతులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

కరెంటు కావాలని, ఇవ్వాళ్ల కరెంట్ వద్దనే ఫొటోలు దేశమంతా రావాలే.... నా కోసమే ధర్నా చేయాలని అన్నారు. మళ్లీ రైతులు వినతిపత్రం ఇవ్వబోయి ముఖ్యమంత్రికి చెప్పాలని కోరారు. కేటీఆర్ రైతులతో సీఎంకు ఇంతమంది వద్దన్నారని చెపుతా ఇగా కాగితాలతో నడవదు. ధర్నాలు చేయాలే. సీఎం సారు ఏమంటున్నాడంటే నాకు వినబడడం లేదు. నువ్వే అంటున్నావు అన్నారు. ఆయనకు వినబడాలంటే ఎక్కడోల్లు అక్కడ రోడ్డెక్కోవాలే అంటూనే ముఖ్యమంత్రికి చెపుతానని వెళుతుండగా రైతులు తెలంగాణ ఉద్యమం లెక్క కరెంట్ ఉద్యమమా సార్ అనడం కొసమెరుపు.

ఇంటికి చేరుకున్న ఒమన్ బాధితులు


హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఒమన్ బాధితులు

పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చారు. దీంతో మొదటి విడతగా 50 మంది ఇంటిదారి పట్టగా, బుధవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. వారిని ప్రవాస మిత్ర నిర్వహకులు మంద భీం రెడ్డి, ఇండియన్ సోషల్ క్లబ్ సభ్యులు స్వాగతం పలికారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ఒమన్ దేశంలోని పెట్రో గల్ఫ్ కంపెనీలో మోసపోయిన బాధితులు బుధవారం ఇంటికి చేరుకున్నారు. పెట్రో గల్ఫ్ కంపెనీ కార్మికులకు ఇవ్వాల్సిన గ్రాట్యూటీ ఇవ్వకపోగా, కార్మికులను వెళ్లగొట్టాలనే ఆలోచనతో మూడు, నాలుగు మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో కార్మికులు చేతిలో డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీ యాజమాన్యంపై మస్కట్‌లోని లెబర్ కోర్టులో కార్మికులు కేసులు వేశారు. ఇండియన్ ఎంబసీ పేరిట బకాయిలు రాబట్టేందుకు ప్రభుత్వం న్యాయ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు అవకాశం ఉన్న చోట ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

ఇండియన్ సోషల్ క్లబ్ కన్వీనర్ గుండేటి గణేష్ బాధితులకు ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.వెయ్యి ఇవ్వడంతోపాటు ఒమన్‌లోని భారత రాయబారి ఇంద్రామణి పాండే స్పందించి ఉచితంగా ఫ్లైట్ టికెట్లను ఇప్పించినందుకు అభినందించారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములనుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.


మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్కు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'ఎస్ఎల్‌పీ పదోన్నతుల్లో ఆర్జీ-2 కార్మికులకు నష్టం'

యైటింక్లయిన్‌కాలనీ: ఎస్ఎల్‌పీ పదోన్నతుల కల్పనలో ఆర్జీ-2 డివిజన్ కార్మికులకు నష్టం వాటిల్లుతున్నట్టు ఏఐటీయూసీ నాయకులు ప్రకాష్, అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్, వెంకట్రావ్, సత్యనారాయణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర ఏరియాల్లో ఎస్ఎల్‌పీ పదోన్నతులు ఇస్తున్నా ఆర్జీ-2 అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. లేదన్నారు. ఈవిషయంలో గుర్తింపు సంఘం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.

'వారసత్వ హామీని నిలబెట్టుకోని టీబీజీకేఎస్'



7ఎల్ ఈపీలో మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ నాయకుడు దశరథంగౌడ్

యైటింక్లయిన్‌కాలనీ: వారసత్వ ఉద్యోగాలపై ఇచ్చిన హామీని టీబీజీకేఎస్ నిలబెట్టుకోలేదని హెచ్ఎంఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు దశరథం ఆరోపించారు. బుధవారం 7ఎల్ ఈపీలో జరిగిన గేట్‌మీటింగ్‌లో వీరస్వామి, యాదగిరి సత్తయ్యలతో కలసి మాట్లాడారు. జాతీయసంఘాలే వీఆర్ఎస్ పోగొట్టాయని చెప్తున్న వెంకట్రావ్ మొన్నటిదాక అక్కడ పనిచేయలేదా అని ప్రశ్నించారు. టీబీజీకేఎస్‌కు వీఆర్ఎస్ తెచ్చే సత్తాలేదనే జాతీయ సంఘాలు సమ్మెకు దిగాయని పేర్కొన్నారు. యాజమాన్యంతో కలసి సమ్మె విఫలం చేయడానికి టీబీజీకేఎస్ విఫలయత్నం చేసిందని ఆరోపించారు. వెంకట్రావ్ ఛైర్మన్‌పై ఒత్తిడి చేసి తమను బదిలీ చేయించినట్టు దశరథం ఆరోపించారు. లాభాల వాటా ఎగ్గొట్టడానికి ఈ ఏడాది రూ.356 కోట్ల నష్టం వచ్చినట్టు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ మీటింగ్‌లో ప్రతాప్‌రావు, మధునయ్య, రామయ్య, పెరుమయ్య, ఆరిఫ్, లక్ష్మయ్య, సత్యనారాయణరెడ్డి, మొగిలిలు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

● ఏజీఎం ఫణికుమార్

శ్రీరాంపూర్: సింగరేణి కార్మికులు కష్టపడి పని చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ఏజీఎం ఫణికుమార్ పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-8గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులకు సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ పత్రాలు అందజేసి మాట్లాడారు. ఆర్కే-8గనిలో ఈ సంవత్సరం కూడా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అనంతరం అధిక ఉత్పత్తికి కృషి చేసిన కార్మికులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏజెంట్ జాన్‌ఆనంద్, గని మేనేజర్ శ్రీనివాస్‌చారి, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్ఓ విజయ్‌కుమార్, పిట్ ఇంజనీర్ భీమయ్య పాల్గొన్నారు.

జేఎంఈటీలకు బీ గ్రేడ్ ఇవ్వాలి

● ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి సమ్మయ్య



కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న సమ్మయ్య

శ్రీరాంపూర్: జేఎంఈటీలకు సంబంధించి ఐదు సంవత్సరాల బాండును తొలగించి గత అగ్రిమెంట్లకు అనుకూలంగా రెండు సంవత్సరాలకు బీగ్రేడ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6గనిని సందర్శించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన జేఎంఈటీలు, బదిలీ వర్కర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేఎంఈటీల, బదిలీ వర్కర్ల సమస్యలపై ఈ నెల 20న నర్సయ్య భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. షాట్‌ఫైరర్‌గా పూర్తిస్థాయిలో వీరి సర్వీసును వాడుకుంటున్నందున ఇన్సెంటివ్, ఓటీ సౌకర్యం కల్పించాలన్నారు. రిజెక్టెడ్ క్వార్టర్లు కాకుండా వీరికి క్వార్టర్ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. ఇతర మైనింగ్ సూపర్‌వైజర్ల మాదిరిగా సర్వీసు చేసుకుంటున్నందున లీవులు, ఎల్‌టీసీ తదితర సౌకర్యాలు పర్మినెంట్ మైనింగ్ ఉద్యోగిలాగా కల్పించాలన్నారు. పై చదువులకు ఎన్‌ఓసీ ఇవ్వాలని పేరొకన్నారు. బదిలీ వర్కర్లకు 190మస్టర్లు కాగానే ప్రమోషన్ కల్పించాలన్నారు. అదనపు ఎస్‌డీఎల్ ఆపరేటర్‌గా వాడుకుంటున్న వీరికి 4లేదీ 5వ క్యాటగిరి యాక్టింగ్ ఇవ్వాలన్నారు. మైనింగ్ సూపర్‌వైజర్ ట్రైనింగ్ కల్పించి వారికి ప్రమోషన్ కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్, ఇమ్మడిచెట్టి రాంచందర్, డీకొండ మల్లయ్య, సదానందం, పర్వతాలు, బూర్ల సత్యనారాయణ, రాయనర్సు ఉన్నారు.

వేతనాల పెంపుపై కార్మికుల్లో ఉత్కంఠ

● నేటి నుంచి రాంచీలో పదో వేజ్‌బోర్డు సమావేశం ● గతం కంటే ఎక్కువగా పెంచాలని సంఘాల డిమాండ్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: పదో వేజ్‌బోర్డులో ఎంత శాతం వేతనాలు పెరుగుతాయోనని కార్మికులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాంచీలో కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ భట్టాచార్య అధ్యక్షతన గురు, శుక్రవారం జేబీసీసీఐ 10 (వేతన కమిటీ) సమావేశం జరగనుంది. పదో వేతన ఒప్పందం జూలై 1, 2016 నుంచి అమలు కావాల్సి ఉంది. పదో వేతన ఒప్పందం చర్చలు డిసెంబర్ 2016లో ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు జరిగిన చర్చలలో అసలు విషయమేమీ తేలలేదు.

రిటైర్ట్ కార్మికుల మెడికల్ స్కీం..

ఇక రిటైర్డ్ అయిన కార్మికులకు తొమ్మిదో వేతన ఒప్పందంలో చేసుకున్న మెడికల్ స్కీంలో సాధారణ జబ్బులకు రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు పెంచేందుకు అంగీకరించారు. గుండె, క్యాన్సర్, పక్షవాతం, మూత్రపిండాలు తదితర వ్యాధులతో పాటు సీరియస్ యాక్సిడెంట్, మోకాళ్ల చిప్పల మార్పిడిలను కూడా చేర్చి జబ్బులకు రూ.10 లక్షల సీలింగ్‌ను ఎత్తివేసి ఎంత ఖర్చయినా భరించే విధంగా జేబీసీసీఐ-10లో ఆమోదించారు. ఈ స్కీం రిటైర్డ్ అయిన కార్మికుడు, అతని భార్య వారిపై ఆధారపడ్డ వికలాంగులైన కుటుంబ సభ్యులకు వర్తిస్తుంది. సింగరేణిలో రెఫరల్ ఇబ్బందులను తొలగించడానికి హెల్త్‌కార్డులు ఇస్తారు. దుర్వినియోగం కాకుండా ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. పై సవరణలు, ఒప్పందంలోని అంశాలు జూలై 2016 నుంచి అమలు చేస్తారు.

రూ.40 వేల కోట్ల నిధులతో పెన్షన్ ట్రస్ట్ నడుస్తుందని, దీనిని ఇలాగే కొనసాగిస్తే ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన కార్మికులకు, భవిష్యత్తులో దిగిపోయే వారికి పెన్షన్ ఇవ్వడంలో 2020 తర్వాత సంక్షోభంలో పడిపోతుందని కోలిండియా పేర్కొంది. ఈ సంక్షోభం నుంచి బయట పడటానికి బొగ్గు అమ్మకంపై ప్రతీ టన్నుకు రూ.20లు యూనియన్లు కోరితే యాజమాన్యం రూ.15 ఇవ్వడానికి అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిన నేపథ్యంలో ప్రతి కార్మికుడి జీతంపై 14 శాతం రికవరీ చేస్తే తప్ప పెన్షన్ కొనసాగే పరిస్థితి లేదు. దీంతో యాజమాన్యం పెట్టిన ప్రతిపాదన 7శాతం కార్మికుడు భరించాలనే ఒప్పందానికి యూనియన్లు వచ్చాయి. దీనిని జూలై 2016 నుంచి వర్తింపజేస్తున్నారు. దీని వల్ల కార్మికుడిపై అదనంగా 2.09 శాతం భారం పడనుంది. పెన్షన్‌ను కొనసాగించడానికి ఇంతకన్నా మార్గం మరొకటి లేదని మిగతా అంశాలు బోర్డ్ ఆఫ్ ట్రస్టీ (బీఓటీ)లో నిర్ణయిస్తారని యూనియన్లు పేర్కొన్నాయి.

కోలిండియాలో రిజర్వ్ ఫండ్ (ప్రతీ సంవత్సరం లాభాలలో నుంచి రిజర్వ్ చేసిన నిధి) రూ.55,000 కోట్లు ఉంది. కేంద్ర ప్రభుత్వం జేబీసీసీఐ చర్చల సందర్భంగా ఈ నిధిని తీసుకోవడం జరిగింది. దీంతో కోలిండియా ఆర్థిక సంక్షోభంలో పడింది. కేంద్రం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల అధికారులకు పది సంవత్సరాల కాలపరిమితితో కేవలం 15శాతం మాత్రమే వేతనాలు పెంచుతామని సిఫార్సులను చేయడం జరిగింది. కార్మికుల పట్ల కూడా అదే విధానాన్ని అవలంభిస్తోంది. కోలిండియా యాజమాన్యం, జేబీసీసీఐ-10 (వేతన కమిటీ) చర్చల సందర్భంగా నాలుగు సార్లు రూ.3వేల ప్యాకేజీనే అంటే 7శాతం పెరుగుదల మాత్రమే ఉంటుందని చెబుతూ వచ్చింది. యూనియన్ల హెచ్చరిక మేరకు రూ.5 వేల ప్యాకేజీని అంటే 14 శాతం పెరుగుదలతో అలవెన్స్‌లు కలిపి 18.2 శాతం పెరుగుదలను ముందుకు తెచ్చింది. గత వేతన ఒప్పందాలలో బెనిఫిట్‌ను లెక్కించకుండా (బేసిక్ ప్లస్ ఎస్‌డీఏ ప్లస్ బోనస్) మొత్తంపై కాకుండా కేవలం బేసిక్ మరియు వీడీఏ పైన మాత్రమే పెరుగుదల చూపిస్తూ మోసం చేయడానికి చూసే ప్రయత్నాలను యూనియన్లు తిప్పి కొట్టాయి. చివరకు పాత పద్ధతిలో 25శాతం మరియు 4 శాతం స్పెషల్ అలవెన్స్‌ల కంటే తక్కువగా పెంచితే ఒప్పుకునేది లేదని యూనియన్లు స్పష్టం చేశాయి. దీంతో కోలిండియా యాజమాన్యం బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని గత సమావేశంలో పేర్కొంది.

2016లో కోలిండియా, సింగరేణిలు కేంద్ర ప్రభుత్వానికి వివిధ ట్యాక్స్‌లు చెల్లించిన అనంతరం కూడా నికర లాభాలు రూ.15,340.13 కోట్లు ఉన్నాయి. ఇంత లాభాలలో ఉన్న సంస్థలలో ఆశించిన మేర వేతనాలు పెంచాలని యూనియన్‌లు కోరుతున్నాయి. ఈ సమావేశానికి సింగరేణి ప్రాంతం నుంచి వేతన కమిటి పర్మినెంట్ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య (ఏఐటీయూసీ) మంద నర్సింహారావు (సీఐటీయూ), ప్రత్యామ్నాయ సభ్యులు రియాజ్ అహ్మద్ (హెచ్ఎంఎస్), లట్టి జగన్మోహన్ (బీఎంఎస్)లు హాజరు కానున్నారు. ఐఎన్‌టీయూసీ నుంచి జనక్‌ప్రసాద్ కూడా ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఉన్నప్పటికి ఆ యూనియన్ విషయం కోర్టులో ఉన్నందున వారికి సమావేశంలో ప్రవేశానికి అనుమతి లేదు. సింగరేణి డైరెక్టర్ పర్సనల్ ఆండ్ ఫైనాన్స్ జే పవిత్రన్‌కుమార్, జీఎం పర్సనల్ ఆనందరావులు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

సీఐటీయూ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను బుధవారం ఓసీపీ-3 కృషిభవన్‌లో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డివిజన్ కార్యదర్శి ఉల్లి మొగిలి మాట్లాడారు. బొగ్గు పరిశ్రమల కార్మికులపై ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నట్టు పేర్కొన్నారు. 10వ వేతన ఒప్పందం ఆలస్యం కావడం, ప్రతి మూడేళ్లకు ఒకసారి పెరగాల్సిన పెన్షన్‌ను 1998 నుంచి పెంచకపోవడం వంటి కారణాలతో కార్మిక వర్గం నష్టపోతున్నట్టు మొగిలి తెలిపారు. బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పడంతో వాటి భవిష్యత్తు ప్రశ్నార్థకం కానున్నట్టు పేర్కొన్నారు. ఈనెల 21, 22 తేదీల్లో గోదావరిఖనిలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో ప్రస్తుతం కార్మికవర్గం ఎదుర్కొంటున్న సవాళ్ళు, హక్కుల సాధనకు అనుసరించాల్సి న వ్యూహాలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ వెంకన్న, శంకర్, రాజేషం, భూమయ్య, లక్ష్మీరాజం పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

'అధిక పని భారం మోపడం తగదు'

శ్రీరాంపూర్: జేఎంఈటీలపై అధిక పని భారం మోపడం తగదని ఏఐటీయూసీ బెల్లంపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జీ వంగరి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కెన్యూటెక్ గనిని సందర్శించి జేఎంఈటీ, డిప్లొమోహోల్డర్ల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. జేఎంఈటీలలో గ్యాస్ టెస్టింగ్ లేకున్నా బ్లాస్టింగ్ చేయిస్తూ కన్వర్జెన్స్‌కి పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జేఎంఈటీలపై అధిక పనిభారం మోపకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె నర్సయ్య, సారేందర్, నర్సయ్య, శాంతయ్య, చక్రపాణి, నారాయణలు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం'

మందమర్రి: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. బుధవారం ఏరియాలోని కేకే1గనితో పాటు స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణములో యాజమాన్యం చేపట్టిన స్వచ్ఛభారత్ పక్వాడాలో భాగంగా చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ గోవిందరాజు, ఐఈడీ రాజన్న, గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ లు పాల్గొన్నారు.



సింగరేణి పాఠశాలలో చెత్తను తొలగిస్తున్న మందమర్రి జీఎం రాఘవులు

రెబ్బెన: స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవిశంకర్ అన్నారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల, ఆరోగ్యకేంద్రంలో ఏరియా జనరల్ మేనేజర్ రవిశంకర్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రం పరిసరాలలో ఉన్నా చెత్తా చెదారాన్ని తీసివేశారు. అనంతరం సింగరేణి పాఠశాల ఆవరణలోని ప్లాంటేషన్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు అనురాధ, ఎస్‌ఓటు జీఎం కొండయ్య, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సదాశివ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

'స్వచ్ఛపక్వాడలో భాగస్వాములు కావాలి'

శ్రీరాంపూర్: స్వచ్ఛపక్వాడ కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పిలుపునిచ్చారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని జీఎం కార్యాలయంలో అన్ని గనులు, విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని ఈ నెల 18,19తేదీల్లో అన్ని గనులు, డిపార్టుమెంట్లపై నిర్వహిస్తూ కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. అన్ని గనులు, డిపార్టుమెంట్లపై పరిశుభ్రతతో పాటు కాలనీల్లో కూడా కార్మికులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీలు చేపట్టాలని పేర్కొన్నారు.


నాగుల మల్యాలలో నీరు లేక ఎండిపోయిన నాగుల చెరువు

కాలువల పునరుద్ధరణ

❒ ఐదు గ్రామాల చెరువులకు అందనున్న సాగు నీరు ❒ రూ. 40 లక్షలతో ప్రతిపాదనలు

కొత్తపల్లి: కరీంనగర్ ఉమ్మడి మండలంలో ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. నాగుల మల్యాల చెరువు నింపితే మిగతా చెరువులకు గొలుసు కట్టు ద్వారా నీరు వివిధ చెరువుల్లోకి వెళుతుంది. కొత్తపల్లి మండలం ఆచంపల్లి వద్ద కట్టిన వరద కాలువ ద్వారా నాగుల మల్యాల, కమాన్‌పూర్, కొండాపూర్, బద్దిపెల్లి, బావుపేట, కమాన్‌పూర్, ఎలగందుల గ్రామాల చెరువుల్లోకి నీరు రాకుండా పోయింది. ఈ గ్రామాల్లో చెరువుల కింద దాదాపు 1600 ఎకరాలు సాగు భూమి ఉంది. వర్షాలు కురిస్తే తప్ప పంటలు పండించే పరిస్థితి లేదు. ఇంత వర్షాకాలంలో కూడా ఈ గ్రామాల్లోని చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి. గంగాధర మండలం ఆచంపల్లి శివారులో వరద కాలువ నిర్మించడంతో ఎగువ ప్రాంతంలోని వర్షపు వరద నిలిచి పోయి ఆచంపల్లి కాత్రాయిని కుంట ఎండింది. ఈ కుంటపై ఆదార పడ్డ నాగులమల్యాల, కొండాపూర్, ఆసిఫ్‌నగర్, బద్దిపల్లి, కమాన్‌పూర్, ఎలగందుల, గొలుసుకట్టు చెరువులు కూడా ఎండిపోయాయి. దీంతో ఆయా చెరువుల ఆయకట్టు భూములు బీళ్లుగా మారాయి. నాగుల మల్యాల చెరువులోకి వరద కాలువ నుంచి నీటిని మళ్లించి ఆరు గ్రామాలను ఆదుకుందామన్న ప్రయత్నం ఫలించలేదు. 24లక్షలతో నిర్మించిన తూము నిరుపయోగంగా మారింది. దీంతో ఆరు గ్రామాల్లో సాగు, తాగు నీటి సమస్యలు తలెత్తాయి. ఈ సమస్యను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువు వరకు కాలువ నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేశారు. 40 లక్షలతో తూము నిర్మాణం చేపట్టెందుకు ప్రణాళిక రూపొందించారు. ఆచంపల్లి శివారులోని వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువులోకి నీటిని మళ్ళించెందుకు తూము నిర్మాణం చేపట్టనున్నారు. తూము నిర్మాణానికి ప్రభుత్వ పరిపాలన అనుమతులతోపాటు టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. 2.7కిలో మీటర్ల కాలువ నిర్మాణపనులు ప్రారంభమయ్యేలోపే తూము పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.


కమాన్‌పూర్‌లో నీరు లేక వెలవెల బోతున్న పెద్దచెరువు

యాసంగి వరకు నీరందిస్తాం

● ఎమ్మెల్యే గంగుల కమలాకర్



వచ్చే యాసంగి వరకు ఈ ఐదు గ్రామాలకు నీరందించి తీరుతాం. ఇప్పటికే ఆచంపల్లి నుంచి నాగుల మల్యాల వరకు నీటిని తెచ్చెందుకు ప్రతిపాదనలు కూడా పంపాం. వచ్చిన వెంటనే కాలువలను ఏర్పాటు చేస్తాం. మీటర్ వెడెల్పుతో కాలువ నిర్మాణం చేపట్టి దాదాపు రెండు వందల క్యూసెక్కు నీరువిడుల అవుతుంది. నాగుల మల్యాల, కొండాపూర్, బాబుపేట, బద్దిపెల్లి, కమాన్‌పూర్, ఎలగందుల చెరువులను ఎస్సారెస్పీ నీటితో నింపుతాం. కాలువ నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయి. నీటి మళ్లింపు పనులు చేపడుతాం.

ప్రోత్సాహమేది..?

- పాఠశాలల క్రీడోత్సవాలకు కేటాయించని నిధులు
- చేతులెత్తేసిన విద్యాశాఖ
- దాతలు సహకరిస్తేనే ఎస్‌జీఎఫ్ క్రీడలు
- లేకుంటే సెలెక్షన్స్‌తోనే సరి
- అయోమయంలో మండల, జోన్ స్థాయి క్రీడా నిర్వాహకులు
- ఉమ్మడి జిల్లాలో దయనీయ పరిస్థితిలో క్రీడలు


క్రీడలు అడుతున్న విద్యార్థులు (ఫైల్)

మంథని : క్రీడలకు ప్రాథమిక దశలోనే అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు నీటిమీది రాతలేనని ఎస్‌జీఎఫ్ క్రీడలు నిరూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేస్తుందని, క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని చెబుతున్నా హామీలుగానే మిగిలిపోతున్నాయి. శారీరకంగా, మానసికంగా విద్యార్థులు చురుకుగా ఉండటానికి మండల, జోన్ స్థాయిల్లో నిర్వహించాల్సిన క్రీడలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం కరువైంది. ప్రతి సంవత్సరం ఆగస్టు చివరి వారం, సెప్టెంబర్ మొదటి వారంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెంటిక్స్ పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పోటీల నిర్వహణలో ఈయేడు అయోమయం నెలకొంది. మండల, జోన్ స్థాయిల్లో నిర్వహించే క్రీడోత్సవాలకు ప్రభుత్వ పరంగా ఎలాంటి నిధుల కేటాయింపు లేదని ఇప్పటికే జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు పాఠశాలల్లో 60 రోజుల పాటు కొనసాగుతున్న 3 ఆర్ ప్రోగాం మరో అడ్డంకిగా మారింది. నిధుల కేటాయింపు లేమి, 3 ఆర్ కార్యక్రమంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎస్‌జీఎఫ్ నిర్వహణ డోలాయమానంలో పడిపోయింది. ఆగస్టు చివరి వారంలో మండల, జోన్ స్థాయిల్లో ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం ఓ వైపు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్న క్రమంలో ఈ సమస్యలు అడ్డంకిగా మారాయి. ఇప్పటికే వివిధ జోన్‌ల, మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కార్యదర్శుల నియామకాన్ని విద్యా శాఖ పూర్తిచేసింది. మండల, జోన్ స్థాయిల్లో క్రీడోత్సవాల నిర్వహణ కోసం త్వరలో వారు ప్రణాళిక రూప కల్పన కోసం సమావేశం కాబోతున్నారు. అయితే ఇప్పటికే తాము మండల, జోన్ స్థాయిల్లో క్రీడా నిర్వహణ కోసం ఎలాంటి నిధులు కేటాయించలేమని డీఈవో కార్యాలయం నుంచి ఆయా జోన్, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులకు ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో కనీసం జోన్ స్థాయిలో క్రీడల నిర్వహణకు రూ. 5 వేలు కేటాయించారు. ప్రస్తుతం అదీ ఎత్తివేశారు. దీంతో రెండు స్థాయిల్లో దాతలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతోనే క్రీడోత్సవాల నిర్వహణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో క్రీడల నిర్వహణ కోసం నిర్వాహకులు దాతల కోసం గాలిస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం కొనసాగుతున్న 3ఆర్స్ (రీడ్, రైటింగ్ అండ్ అర్థమెటిక్స్) ప్రోగ్రాం ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలకు మరో అడ్డంకింగా మారింది. ఈ తరగతుల విద్యార్థులు 3ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని విడిచి పెట్టి క్రీడలకు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో 4 తరగతుల విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. మరోవైపు 10వ తరగతి విద్యార్థులకు చాలా విలువైన సమయం కావడంతో వారి భాగస్వామ్యం చాలా తక్కువగా ఉండే అవకాశం ఉంది. పరిస్థితి ఇలా ఉంటే అసలు క్రీడల్లో పాల్గొనే విద్యార్థులే ఉండరు. క్రీడోత్సవాలు జరిగే సమయంలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు 3 ఆర్స్ ప్రోగాం నుంచి మినహాయింపు ఇస్తే వారు క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంది. లేకుంటే ఎస్‌జీఎస్ క్రీడోత్సవాలు కేవలం పాఠశాలల్లో సెలక్షన్స్‌కు మాత్రమే ఉపయోగ పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల నిర్వహణ సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, నిర్వాహకులు కోరుతున్నారు.



క్రీడల నిర్వహణకు నిధులు కేటాయించాలి

● రాజమల్లయ్య, ఎస్‌జీఎఫ్, జోన్ కార్యదర్శి, మంథని



మండల, జోన్ స్థాయిల్లో క్రీడోత్సవాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించాలి. అప్పుడే క్రీడలు విజయవంతం అవుతాయి. నిధులు కేటాయింపు ఉంటే ఏర్పాట్లు బాగా జరిగి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే అవకాశముంది. ఈయేడు నిధులు కేటాయింపు లేదని ఉత్తర్వులు రావడంతో కొంత నిరుత్సాహానికి గురయ్యాం. దీంతో క్రీడోత్సవాల నిర్వహణకు దాతలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటాం. నిధుల లేమీ, దాతలు సహకరించకుంటే కేవలం సెలెక్షన్స్‌తోనే సరిపెట్టుకుని అవకాశం ఉంది.

క్రీడల నిర్వహణ ఎంతో కష్టం

● దొమ్మటి రవి, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి, మంథని



మండల, జోన్ స్థాయిల్లో పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడోత్సవాలు నిర్వహించడం కష్టంతో కూడుకున్న పని. వారం రోజులు పాటు అందరూ సమిష్టిగా సమన్వయంగా పని చేస్తేనే విజయవంతం అవుతాయి. మేమంతా విద్యార్థులు, క్రీడల కోసం కష్ట పడటానికి సిద్ధంగా ఉన్నా ప్రభుత్వ పరంగా నిధుల కేటాయింపు లేక పోవడం క్రీడల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోంది. ఏటా దాతల సహకారం తీసుకుంటున్నాం. నిధుల కేటాయింపు కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి.

శరత్ వర్మ



క్రికెట్ మైదానంలో శరత్ వర్మ



గల్లీ నుంచి ఢిల్లీ దాక..

● క్రికెట్‌లో రాణిస్తున్న కల్లెడ యువకుడు ● జాతీయ స్థాయికి ఎంపిక కోసం శిక్షణ

జగిత్యాల రూరల్ : చిన్ననాటి నుంచి క్రికెట్ ఆడుతూ రాణించాలనే కోరిక నిజం చేసుకున్నాడు. పట్టుదలతో శిక్షణ పొంది జాతీయస్థాయికి ఎదిగాడు. జగిత్యాల మండలం కల్లెడకు చెందిన శరత్‌వర్మ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. శరత్‌వర్మ తొమ్మిదవ తరగతి చదువుతున్న సమయంలో తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందింది. ఇంటర్ చదువుతుండగా తండ్రి గడికొప్పుల లక్ష్మీపోచయ్య కూడా మృతి చెందాడు. అయిన వారిని కోల్పోయిన శరత్‌వర్మ బంధువుల సహాయంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందుతూ చెన్నై హెచ్‌సీఏలో జరిగిన లీగ్స్‌లో రెండు సార్లు, ఇతర చోట్ల పలు మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్‌లోని లాసోట్‌లో ఇండియన్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్19 ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ టోర్నమెంట్‌లో స్థానం సాధించాడు. మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడి 216స్ట్రయిక్ రేట్‌తో ప్రతిభ కనబర్చాడు. కీపర్‌గా, బ్యాట్స్‌మన్‌గా రాణిస్తున్న శరత్‌వర్మ బ్యాటింగ్‌లో యావరేజ్ పరుగులు 50 శాతం, కీపింగ్‌లో క్యాచ్‌లు 80 శాతం యావరేజ్‌లో ఉన్నాడు. తన బంధువుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి వరకు ఎదిగానని భవిష్యత్‌లో మరింత పట్టుదలతో ఆడి జాతీయ స్థాయి రంజీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడటమే తన ముందున్న లక్ష్యమని శరత్‌వర్మ పేర్కొంటున్నాడు.

శరత్‌వర్మ క్రికెట్ ప్రస్థానం..

2011 హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో చేరాడు. 5 సంవత్సరాలు శిక్షణ తీసుకున్నాడు. 2013 సంవత్సరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టులో పాల్గొన్నాడు. 2014-15 సంవత్సరంలో జాతీయస్థాయి క్రికెట్ జట్టులో ప్రయత్నించి విఫలమయ్యాడు. 2016లో జాతీయస్థాయి క్రికెట్‌లో చోటు సాధించాడు. 2016 రాజస్థాన్‌లోని లాసోట్‌లో జరిగిన క్రికెట్‌మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయి లో ఆడాడు. 2017 ఆల్ ఇండియా చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వీవీఎస్ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. జాతీయస్థాయి రంజీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని శరత్ వర్మ పేర్కొంటున్నాడు.


బ్యాటింగ్‌లో మెళకువలు నేర్చుకుంటున్న శరత్ వర్మ

బోసిపోయిన వరదకాలువ

● ప్రశ్నార్థకంగా మారిన సాగు ● నీటి కోసం ఎదురుచూపు


బోసిపోయిన వరద కాలువ


మదిరిన వరినారు

బోయినపల్లి : వరదకాలువను నమ్ముకొని సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. నెలరోజులుగా వర్షాలు లేకపోవడంతో పోసిన వరినార్లు ముదిరిపోయే దశకు వచ్చాయి. దీంతో రైతన్నల పరిస్థితి దయనీయంగా మారింది. శ్రీరాంసాగర్ మిగులు జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం 122 కిలోమీటర్ల వరద కాలువ ను తవ్వింది. ఎస్సారెస్పీ సమృద్ధిగా నిండినప్పుడు మిగులు జలాలు వరద కాలువ ద్వారా వచ్చి మిడ్‌మానేరులోకి చేరుతాయి. వరద కాలువ నిర్మాణం పూర్తయి పదేళ్ల అయ్యింది. అయితే మిడ్‌మానేరు డ్యాం మొన్నటి వరకు పూర్తి కాకపోవడంతో ఎస్సారెస్పీ పూర్తిస్థాయిలో నిండిన సందర్భాల్లో వరద కాలువ ద్వారా నీటిని కరీంనగర్ ఎల్ఎమ్‌డీ ప్రాజెక్టుకు తరలించారు. వరద కాలువలో సమృద్ధిగా నీరు పారుతున్న సందర్భాలలో కాలువ మొదటి నుంచి చివరి వరకు 122 కిలోమీటర్ల పొడవున రైతన్నలు వరి పొలాలు, పత్తి పంటలను సాగుచేస్తూ వస్తున్నారు. గత ఏడాది కూడా వరద కాలువ ద్వారా రైతులు రెండు పంటలను సాగుచేశారు. బోయినపల్లి మండలంలోని విలాసాగర్, రత్నంపేట, జగ్గారావుపల్లి, మర్లపేట, దేశాయిపల్లి, రాజన్నపేట గ్రామాల రైతులు వరదకాలువపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నా రు. ఈ ఖరీఫ్‌లో కూడా 500 ఎకరాల వరిపొలాలను సాగు చేసేందుకు నాట్లు పోశారు. అయితే మిడ్‌మానేరులో 10 టటీఎంసీల నీటి నిల్వకు పనులు పూర్తయినా ఎస్సారెస్పీ ఎగువభాగాన వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరుకుంది. వరదకాలువకు నీరు విడుదల చేసే అవకాశం లేకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్ధకంగా మారింది. కొంత మంది రైతులు వర్షాలు కురుస్తాయని నమ్మకం తో వరినాట్లు కూడా వేశారు. నెలరోజులుగా వర్షం కురవకపోవడంతో రైతన్నలు వేసిన వరిపొలాలు ఎండిపోతున్నాయి. మరికొంత మంది రైతులు వరద కాలువలో చిన్నచిన్న బావులను తవ్వుతూ నీటి కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

వరద నీటి కోసం ఎదురుచూపు

● రంగి తిరుపతి యాదవ్, రత్నంపేట, రైతు



వరద కాలువ నీటి కోసం రైతులమంతా ఎదురుచూస్తున్నాం. గత ఏడాది రెండు పంటలు పండించాం. ఈ ఏడాది కూడా వరద కాలువ వస్తుందనే ఆశతో ఏడు ఎకరాల పొలాన్ని సాగు చేశాం. కాలువలో చుక్క నీరు లేకుండా అడుగంటిపోవడంతో సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది.

నార్లు ముదిరిపోయాయి

● సురేందర్, విలాసాగర్, రైతు



వరద కాలువ మీద ఆధారపడి ఏడేళ్లుగా పంటలను సాగు చేస్తున్నాం. ఈ ఏడాది కూడా ఎస్సారెస్పీ ద్వారా నీరు వస్తుందనే నమ్మకంతో 8 ఎకరాల పొలాన్ని సాగు చేసేందుకు నారు పోశాం. పోసిన నారు 45 రోజులు దాటినా వరద కాలువలో నీరు రాకపోవడంతో నార్లు ముదిరిపోయాయి. ఈ ఖరీఫ్‌లో తాము తీవ్రంగా నష్టపోయాం.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

